teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 361 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 4 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రౌస్ అవెన్యూ కోర్టుకు మరో ఎమ్మెల్సీ కవిత పిటిషన్

### కవిత అప్లికేషన్ పై సమాధానంకు దర్యాప్తు సంస్థలకు నోటీసులు

న్యూ ఢిల్లీ, మే 03 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయ్యి జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ కోర్టుకు కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె మరో పిటిషన్ వేశారు. తన కేసు విచారణకు వచ్చినప్పుడు నేరుగా కోర్టులో హాజరుపరచాలని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు కవిత. ఢిల్లీ మద్యం విధానంపై ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నెల 7తో కవిత

మిగతా 2 లో





## తెలంగాణలో ప్రచారానికి సిద్ధమవుతున్న రాహుల్ గాంధీ

### కాంగ్రెస్ నేతల్లో పెరుగుతున్న జోరు

తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది ప్రచారంలో కాంగ్రెస్ నేతలు జోరు పెంచుతున్నారు. అగ్రనేతలతో ప్రచారం నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణలో ప్రచారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిద్ధమయ్యారు. ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. అలంపూర్ ఎర్రవల్లి క్రాస్ రోడ్డులో బహిరంగ సభ నిర్వహించనున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి విజయం కోసం రాహుల్ గాంధీ ఈ ప్రచారం చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు తదితరులు పాల్గొననున్నారు.

# సామాన్యులకు ₹ ధరాఘాతం

### ధరలదాడిపై కిమ్మనని పాలకులు

### ఎన్నికల వేళ పట్టింపులేని నేతలు

తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్): అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి

మిగతా 2 లో






## ఫోన్ ట్యాపింగ్‌లో కేసులో వెలుగులోకి కేసీఆర్ పేరు

### కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు కలిసి పని చేశాం

### టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలం



తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ట్యాపింగ్‌లో కేసులో తొలిసారిగా మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పేరును టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలం తాజాగా వెలుగులోకి వచ్చింది. కేసీఆర్, ఆయన

మిగతా 2 లో

## స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడానికి సిద్ధం : హరీష్ రావు

### సీఎం రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా అంటూ సవాల్



తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్): స్పీకర్ ఫార్మాట్‌లో తాను రాజీనామా చేయడానికి సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు మరో సవాల్ విసిరారు. తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా? అని

మిగతా 2 లో



## 1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్

.. వివరాలు 2లో



## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం పేరిట కాంగ్రెస్ మేనిఫెస్టో

### లోక్‌సభ ఎన్నికల వేళ మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్

### మేనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హామీలు

హైదరాబాద్, మే 03 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికలు 2024కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేసింది. పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం పేరిట విడుదల చేసింది. మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్, దానం నాగేందర్, రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హామీలు**

1. హైదరాబాద్ మహా నగరానికి బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ ప్రాజెక్ట్ పునఃప్రారంభం.
2. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 ప్రకారం

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,

b) బయ్యారంలో ఉక్కు కర్మాగారం,

c) హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్

d) హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి పక్కనుండి రాపిడ్ (వేగవంతమైన) రైల్వే వ్యవస్థ.

e) మైనింగ్ విశ్వవిద్యాలయం

మిగతా 2 లో

## హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళనలు

### రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణపై అభ్యంతరం వ్యక్తం

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్, మే 03 (తీన్మార్ న్యూస్): రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. దీనిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా శుక్రవారం యూనివర్శిటీ

మిగతా 2 లో

## ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా

### కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో సుప్రీంకోర్టు జూలైకి వాయిదా



.. వివరాలు 2లో



## ఢిల్లీ సీఎంకు మధ్యంతర బెయిల్ విచారణకు సిద్ధంగా ఉండాలి

### ఈడీని కోరిన సుప్రీం కోర్టు జస్టిస్ ఖన్నా

.. వివరాలు 2లో

## గ్రూప్-3 నోటిఫికేషన్ ఖాళీల రివైజ్డ్ బ్రేకప్ వివరాల విడుదల

### అన్ని ఖాళీలను రిజర్వు కేటగిరీల వారీగా ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ






## నేటితో ముగియనున్న ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్, మే 03 (తీన్మార్ న్యూస్): ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల వినతి మేరకు సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ఈనెల 4 వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ్టితో గడువు

మిగతా 2 లో

# ఫోన్ ట్యాపింగ్‌లో కేసులో వెలుగులోకి కేసీఆర్ పేరు

### మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యులు, పార్టీలో ఆయన సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకే తామంతా కలిసి పని చేశామని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో చెప్పినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులను, వారికి ఆర్థిక సాయం అందించే వారిని బెదిరించి లొంగదీసుకునేవాళ్లమని పోలీసులకు ఇచ్చిన వాగ్మూలంలో పేర్కొన్నారు. మూడు ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ విరివిరిగా వాడుకున్నామని, బీఆర్ఎస్ డబ్బు రవాణాకు సహకరించేవారమని రాధాకిషన్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడించినట్లు తెలిసింది.

**హైకోర్టులో బీఆర్ఎస్ పిటీషన్**

లోక్ సభ ఎన్నికల వేళ రాధాకిషన్ రావు వాంగ్మూలం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల వేళ ఈ కేసులో ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని హైకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో తమ పార్టీపై నెగిటీవ్ ప్రచారం చేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, అందుకే హైకోర్టును ఆశ్రయించామని పిటిషన్‌లో పేర్కొంది. అయితే హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుందోనని రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**ఎంపీ బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సైతం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిన్న బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. ఇందులో తాను, సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా బాధితులమే అని చెప్పారు. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోందన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అందుకే ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాజాగా రాధాకిషన్ రావు వాంగ్మూలం, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపణలతో ఉత్కంఠ నెలకొంది. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలువురు ప్రతిపక్ష నేతలు, సెలబ్రెటీలు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే పలువురు అధికారులను అరెస్ట్ చేశారు. దీనిపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు.

# 1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న



తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఏ నాయకుడు చేయని పని చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న. ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. తన పేరు మీద ఉన్న ఆస్తులతో పాటు, తన కుటుంబం పేరు మీద ఉన్న 1.50కోట్ల ఆస్తులన్నీ ప్రభుత్వానికి రాసిచ్చారు. శుక్రవారం ఆయన ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తనకి, తన కుటుంబానికి చెందిన ఆస్తులన్నీ ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చారు. అయితే ఆయన తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పటిది కాదు. గతంలో ఆయన ఒక ప్రకటన చేశారు. తాను ఏ రోజైతే రాజకీయ నాయకుడిగా ప్రజల్లోకి వస్తారో, అదే రోజు తన ఆస్తిని, తన కుటుంబ ఆస్తి మొత్తాన్ని ప్రభుత్వానికి రాసిస్తా అని బహిరంగ ప్రకటన చేశారు. చెప్పినట్టుగానే ఆస్తి రాసిన బాండ్ పేపర్స్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఇచ్చి సీఎస్ కి సమర్పించాలని కోరారు. అనంతరం మల్లన్న మాట్లాడుతూ... నేను ఈరోజు నామినేషన్ పత్రాల్లో రాసిన ఆస్తులు పరిశీలించి పెట్టుకోండి.. అప్పుడే నేను చనిపోయిన తర్వాత నా ఆస్తులు ఏమున్నాయో మీరు పరిశీలించుకునే అవకాశం ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రజలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసాకి జవాబుదారీగా ఉంటానని అన్నారు. నేను క్లీన్ గా రాజకీయాల్లోకి రావాలి అనుకుంటున్నా, క్లీన్ గా ఎన్నికల్లో పోటీ చేయాలి అనుకుంటున్నా.. నాపై పోటీ చేసే నాయకులు కూడా అలానే రావాలని సవాల్ విసిరారు.

మల్లన్న 2015లో తెలంగాణ శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. ఆయన 2019లో జరిగిన హుజూర్‌నగర్ శాసనసభ నియోజకవర్గం స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయాడు. 2021, మార్చిలో తెలంగాణ శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచి ఓటమిపాలయ్యాడు. తీన్మార్ మల్లన్న 2021 డిసెంబరు 7న ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్‌చుగ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు.

# హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళనలు

### మొదటి పేజీ తరువాయి

వద్ద వారు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే అప్రత్తమై.. యూనివర్శిటీ వద్దకు చేరుకున్నారు. అలాగే అదనపు బలగాలను సైతం అక్కడ మోహరించారు. హెచ్‌సీయూ మాజీ వీసీ పి.అప్పారావు పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నారు. 2016లో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ హెచ్‌సీయూ మాజీ వీసీ అప్పారావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రోహిత్ వేముల ఆత్మహత్యతో నాటి వీసీ అప్పారావుకు సంబంధం లేదని గచ్చిబౌలి పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రోహిత్ ఆత్మహత్యతో బీజేపీ నేతలు.. బండారు దత్తాత్రేయ, రాంచందర్‌రావు, స్మృతి ఇరానీకి సైతం సంబంధం లేదని పోలీసులు పేర్కొన్నారు. అయితే కులానికి సంబంధించిన సర్టిఫికెట్ విషయంలోనే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తమ దర్యాప్తులో తేలిందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి పోలీసుల తుది నివేదిక ఆధారంగా తెలంగాణ హైకోర్టు వేముల ఆత్మహత్య కేసు విచారణను ముగించింది.

# ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా

న్యూ ఢిల్లీ, మే 03 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు తదుపరి విచారణను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జూలైకి వాయిదా వేసింది. కాగా, ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు నుండి భోపాల్ హైకోర్టు బెంచ్‌కు బదిలీ చేయాలని ఫిబ్రవరిలో బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని కేసులో నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను మే 3వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు ఈ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ప్రతివాదులు కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో విచారణను జూలైకి వాయిదా వేసింది.

# ఢిల్లీ సీఎంకు మధ్యంతర బెయిల్ విచారణకు సిద్ధంగా ఉండాలి

న్యూ ఢిల్లీ, మే 03 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కామ్ మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారించింది. ఈ కేసును విచారించిన న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా ధర్మాసనం ఎన్నికల కారణంగా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌పై విచారణ చేయవచ్చని పేర్కొంది. ఢిల్లీ ముఖ్యమంత్రికి మధ్యంతర బెయిల్‌కు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని జస్టిస్ ఖన్నా ఈడీని కోరారు. అయితే, న్యాయస్థానం దాని గురించి బహిరంగంగానే ఉందని బెంచ్ న్యాయవాదులను హెచ్చరించింది. మధ్యంతర బెయిల్ మంజూరు చేయవచ్చు లేదా ఇవ్వకపోవచ్చు, కానీ అవకాశాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి సిద్ధంగా కోర్టు ఉందని కోర్టు తెలిపింది. కేసును మే 7కి వాయిదా వేసింది. కేజ్రీవాల్ ఏదైనా ఫైల్‌పై సంతకం చేయాలా అని కోర్టు ఈడీని ప్రశ్నించింది. కేజ్రీవాల్ ను ఇతర ప్రశ్నలు అడిగిన ధర్మాసనం, ఈ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ తేదీన సమాధానం ఇవ్వాలని దర్యాప్తు సంస్థను కోర్టు కోరింది. ఈ కేసులో మార్చి 21న అరెస్టయిన తర్వాత కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసి, కేజ్రీవాల్ పిటిషన్‌పై స్పందన కోరింది.

# సామాన్యులకు ధరాఘాతం

### మొదటి పేజీ తరువాయి

చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. వ    ూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. మరింత అదనంగా జిఎస్టీ వాయిస్తోంది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ధరలపై గట్టిగా మాట్లాడడం లేదు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.600 వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1150అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.800కు పైనే చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఈ ధరలపై పాలకులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఏ వస్తువు రేటు ఎందుకు పెంచుతున్నారో ఎవరికీ తెలియడం లేదు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం పేరిట కాంగ్రెస్ మేనిఫెస్టో

### మొదటి పేజీ తరువాయి

3. భద్రాచల దేవాలయ అభివృద్ధికి అడ్డుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2014 ప్రకారం ఆంధ్రాలో విలీనం అయిన ఐదు గ్రామాలు ఏటపాక, గుండాల, పురుషోత్తం పట్నం, కన్నెగూడెం, పిచుకలపాడులను తిరిగి తెలంగాణాలో విలీనం.
4. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా.
5. హైదరాబాదులో నీతి అయోగ్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు.
6. నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు
7. రామగుండం-మణుగూరు నూతన రైల్వే లైన్ ఏర్పాటు
8. నాలుగు నూతన సైనిక పాఠశాలల ఏర్పాటు
9. కేంద్రీయ విద్యాలయాల సంఖ్య పెంపు
10. నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు
11. జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు.
12. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు
13. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ఏర్పాటు.
14. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ క్యాంపస్ ఏర్పాటు.
15. నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు.
16. అధునాతన వైద్య పరిశోధనల కోసం ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ పరిధిలో కేంద్ర వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు.
17. 73 %డ% 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ సర్పంచులకు నేరుగా బదిలీ.
18. ప్రతి ఇంటికి సౌర శక్తితో కూడిన సొంత విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటు.
19. 19. దిగువ తెలిపిన ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు.
%ఖ%) హైదరాబాద్- బెంగళూరు ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్
%ఎ%) హైదరాబాద్ - నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్
%జ%) హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్
%ఎ%) హైదరాబాద్ నుండి నల్గొండ మీదుగా మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్
%వ%) సింగరేణి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు,
20. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంస్కృతిక మరియు వినోద కేంద్రం
21. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా.
22. డ్రై పోర్టు ఏర్పాటు.
23. హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు

# విడుదలైన టీఎస్ టెట్ 2024 ఎగ్జామ్ షెడ్యూల్

## ఈసారి ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్న పరీక్ష




హైదరాబాద్, మే 03 (తీన్మార్ న్యూస్): టీఎస్ టెట్ 2024 ఎగ్జామ్ షెడ్యూల్ విడుదలైంది. టెట్ పరీక్షను ఈసారి ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఈ నెల 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వెల్లడించింది. ఈ మేరకు సబ్జెక్టుల వారీగా పరీక్షల తేదీలను ప్రకటించింది.

**ఎగ్జామ్ షెడ్యూల్ ఇదే**

- మే 20 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్1)
- మే 20 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్2)
- మే 21 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్1)
- మే 21 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్2)
- మే 22 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్1)
- మే 22 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - ఎస్2)
- మే 24 - పేపర్ 2 సోషల్ స్టడీస్(మైనర్ మీడియం)(సెషన్ - ఎస్1)
- మే 24 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - ఎస్2)
- మే 28 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - ఎస్1)
- మే 28 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - ఎస్2)
- మే 29 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - ఎస్1)
- మే 29 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - ఎస్2)
- మే 30 - పేపర్ 1 (సెషన్ - ఎస్1)
- మే 30 - పేపర్ 1 (సెషన్ - ఎస్2)
- మే 31 - పేపర్ 1 (సెషన్ - ఎస్1)
- మే 31 - పేపర్ 1 (సెషన్ - ఎస్2)
- జూన్ 1 - పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్ (మైనర్ మీడియం)(సెషన్ - ఎస్1)
- జూన్ 1 - పేపర్ 1(మైనర్ మీడియం) (సెషన్ - ఎస్2)
- జూన్ 2 - పేపర్ 1 (సెషన్ - ఎస్1)
- జూన్ 2 - పేపర్ 1 (సెషన్ - ఎస్2)

# కంటోన్మెంట్ ప్రజలకు తొలివిడతగా 6000 ఇందిరమ్మ ఇళ్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ప్రకటన



తెలంగాణ బ్యూరో, మే 03 (తీన్మార్ న్యూస్) కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు తొలివిడతగా 6000 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ ని అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని ఆయన సూచించారు. ఏడో వార్డులోని జయలక్ష్మి గార్డెన్ లో కంటోన్మెంట్ ముఖ్య నేతలు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ నుంచి శ్రీగణేష్ ను, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని అన్ని నియోజకవర్గాలకు 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించామని, కంటోన్మెంట్ కు మాత్రం 6 వేల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు.

# రౌస్ అవెన్యూ కోర్టుకు మరో ఎమ్మెల్సీ కవిత పిటిషన్

### మొదటి పేజీ తరువాయి

జ్యుడీషియల్ కస్టడీ ముగియనుంది. ఈ నేపథ్యంలో కోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు కవిత. కస్టడీ ముగిసిన తర్వాత గత విచారణ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు దర్యాప్తు అధికారులు. ఈసారి మాత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాకుండా విచారణకు నేరుగా హాజరుపర్చాలని కోరుతూ అప్లికేషన్ దాఖలు చేశారామె. కవిత అప్లికేషన్ పై సమాధానం చెప్పాలని దర్యాప్తు సంస్థలకు నోటీసులు ఇచ్చింది రౌస్ అవెన్యూ సీబీఐ కోర్టు. గతంలో సీబీఐ కస్టడీ ముగిశాక బెయిల్ అప్లికేషన్ దాఖలు సమయంలో కవిత వ్యవహార శైలిపై ఆమె న్యాయవాదుల వద్ద అసహనం వ్యక్తం చేశారు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి. కోర్టులో మీడియాతో మాట్లాడటం, దర్యాప్తుపై కామెంట్స్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు సీబీఐ కోర్టు న్యాయమూర్తి. ఆ తర్వాత జరిగిన విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు దర్యాప్తు అధికారులు. ఈ నేపథ్యంలో తనని కోర్టు విచారణకు భౌతికంగా హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని కవిత విజ్ఞప్తి చేశారు.

# నేటితో ముగియనున్న ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువు

### మొదటి పేజీ తరువాయి

ముగియగా.. తాజాగా దాన్ని పొడిగించింది. కాగా ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఈయర్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండ్ ఈయర్ ఎగ్జామ్ ఉంటాయి. సప్లిమెంటరీ పరీక్షల కోసం ఇంటర్మీడియట్ విద్యార్థులు పేపర్లతో సంబంధం లేకుండా రూ.460 పరీక్ష ఫీజు, ప్రాక్టికల్స్‌కు రూ.170, బ్రిడ్జి కోర్సులకు రూ.120 లు చెల్లించాల్సి ఉంటుంది. ఇంప్రూవ్‌మెంట్ ఎగ్జామ్స్ స్టూడెంట్స్ పరీక్ష ఫీజుతో పాటు ఒక్కో పేపర్‌కు రూ.160 చొప్పున చెల్లించాలి. మొదటి, రెండో సంవత్సరం ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకుంటే.. సైన్స్ విద్యార్థులు రూ.1200, ఆర్ట్స్ విద్యార్థులు రూ.1050 చెల్లించాల్సి ఉంటుంది. ఇంప్రూవ్‌మెంట్ ఎగ్జామ్స్ స్టూడెంట్స్ పరీక్ష ఫీజుతో పాటు ఒక్కో పేపర్‌కు రూ.160 చొప్పున చెల్లించాలి. మొదటి, రెండో సంవత్సరం ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకుంటే.. సైన్స్ విద్యార్థులు రూ.1200, ఆర్ట్స్ విద్యార్థులు రూ.1050 చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు మొత్తం 9.80 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4.78 లక్షల మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు, 4.43 లక్షల మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు.

# గ్రూప్-3 నోటిఫికేషన్ ఖాళీల రివైజ్డ్ బ్రేకప్ వివరాల విడుదల

హైదరాబాద్, మే 03 (తీన్మార్ న్యూస్): గ్రూప్-3 అభ్యర్థులకు కొత్త అప్‌డేట్ వచ్చింది. మహిళలకు సమాంతర రిజర్వేషన్‌లను అమలు చేస్తున్నందున గ్రూప్-3 నోటిఫికేషన్‌లో ఖాళీల వివరాల రివైజ్డ్ బ్రేకప్‌ను టీఎస్‌పీఎస్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ రివైజ్డ్ ఖాళీల బ్రేకప్‌లో మహిళలకు రోస్టర్‌పాయింట్ తొలగించి, అన్ని ఖాళీలను రిజర్వు కేటగిరీల వారీగా ప్రకటించింది. తెలంగాణలో గ్రూప్-3 సర్వీసు లో 1,388 ఉద్యోగాల భర్తీకి 2022 డిసెంబర్‌లో టీఎస్ పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తుల ప్రక్రియ 2023 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 23 వరకు కొనసాగగా 5,36,477మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఉద్యోగ రాత పరీక్షలు ఈ ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో టీఎస్ పీఎస్సీ నిర్వహించనుంది. ఈ గ్రూప్ 3 లో మొత్తం 26 విభాగాలకు చెందిన పోస్టులున్నాయి. వీటిలో సీనియర్ అకౌంటెంట్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. శాఖల వారీగా చూస్తే అత్యధికంగా ఆర్థిక శాఖలో 712 పోస్టులు ఉండగా ఉన్నత విద్యాశాఖలో 89, హోంశాఖలో 70 రెవెన్యూ శాఖలో 73 సెకండరీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో 56 పోస్టులున్నాయి.

# స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడానికి సిద్ధం : హరీష్ రావు

### మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేయలేకపోతే కొడంగల్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయడానికైనా రెడీగా ఉండాలని అన్నారు. రాజీనామా విషయంలో నేను మొన్న చెప్పా, ఇప్పుడు చెప్తున్నా ఆగస్టు 15 లోపు 6 హామీలు, 2 లక్షల రుణమాఫీ చేస్తే నేను రాజీనామా చేస్తానని గొంతెత్తి చెప్పారు. లేకుంటే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు చూపించాడన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్లు వేసుకుంటూ కొత్త నాటకం మొదలుపెట్టాడని మండిపడ్డారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నాడు.. ఇప్పుడేమో ఆగస్టు 15 వరకు అని కొత్త నాటకం ఆడుతున్నాడని హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ముంచుకొస్తున్న నీటి ముప్పు

ప్రపంచం ముందున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో జల సంక్షోభం ఒకటి. ఇటు మనదేశంలోనూ నానాటికీ జల వనరుల కొరత పెరుగుతూ పోతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచినీటి వనరుల్లో మన దేశం వాటా 4 శాతం మాత్రమే. మనదేశంలో ప్రతి ముగ్గురిలో ఒక మనిషి స్వచ్ఛమైన నీటిని పొందలేకపోతున్నాడని, 2050 నాటికి దేశంలో నీటి కొరత మరింత పెరగటమే గాక దేశంలో సగం జిల్లాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోబోతున్నాయని నిపుణులు చెబుతున్నారు. 'పంటల సాగును మార్చడం, భారతీయ వ్యవసాయ రంగంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం' అనే అంశంపై డీసీఎం శ్రీరాం ఫౌండేషన్ చేపట్టిన అధ్యయనంలో దేశంలోని జలవనరుల గురించిన అనేక ఆసక్తికర, ఆందోళనకరమైన అంశాలు బయటికొచ్చాయి. భారతదేశపు భూగర్భ జలాల్లో నానాటికీ పెరిగిపోతున్న ఆర్సెనిక్, ఫ్లోరైడ్ సమస్యపై కేంద్ర భూగర్భజల అథారిటీ ప్రతిస్పందనపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసింది. భారతదేశంలోని 25 రాష్ట్రాల్లోని 230 జిల్లాల్లో ఆర్సెనిక్, 27 రాష్ట్రాల్లోని 469 జిల్లాల్లో ఫ్లోరైడ్ భూగర్భ జలాలు కలుషితమ య్యాయి. మనదేశంలో 60 శాతం వ్యవసాయం భూగర్భజలాల ఆధారంగానే జరుగుతోంది. నీతి అయోగ్ 2018 నివేదిక ప్రకారం దేశంలో 60 కోట్ల మంది తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటుండగా, 43 శాతం జనాభాకు నేటికీ రక్షిత సదుపాయం లేదు. ఈ సమస్య కారణంగా ఏటా 2 లక్షలమంది ప్రజలు మృత్యువాత పడుతున్నారు. మనదేశంలోని జల వనరుల్లో 70% కలుషితమైపోవటం, నేటికీ ఇంటి ఆవరణలో తాగునీటి వసతి లేక మరోచోట నుంచి నీళ్లు తెచ్చుకునేవారి జనాభా గణనీయంగా ఉందని ఆ నివేదిక వెల్లడించింది. దేశంలోని అనేక గ్రామాల్లో మంచినీటి కోసం నేటికీ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని, నీటి కొరత మూలంగా దేశం మహిళలు ఏటా సుమారు 15 కోట్ల పని దినాలను కోల్పోతున్నారనీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ? యూనిసెఫ్ సంయుక్త నివేదిక పేర్కొంది. పారిశుధ్యం, తాగునీటి పురోగతిపై ఈ రెండు సంస్థలు చేసిన అధ్యయనంలో మోతాదుకు మించిన భూగర్భజలాల వినియోగం, భూ సారాన్ని దెబ్బతీయటం, అధిక కాలుష్యానికి కారణమై..

అనేక పర్యావరణ , సామాజిక, ఆర్థిక సమస్యలకు దారితీయనుందని వెల్లడైంది. భూగర్భజల వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవటానికి సరైన పర్యవేక్షణ, నియంత్రణ గల వ్యవస్థలు, ప్రణాళికలు అవసరమని ఈ అధ్యయనం వెల్లడించింది. పారిశ్రామిక వ్యర్థ జలాలు, ఇతర మానవ తప్పిదాల కారణంగా హానికారక ఆర్సెనిక్, కాడ్మియం వంటి లోహాలు భూగర్భ జలాల్లో కలిసిపోయి, మానవ, ఇతర ప్రాణుల ఉనికినే ప్రమాదంలోకి నెడుతున్నాయని దీనివల్ల రాబోయే రోజుల్లో భారత్‌లో అనేక ప్రతికూల పరిణామాలు ఏర్పడతాయని ఈ అధ్యయనం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే మనదేశంలోని గంగా పరీవాహక ప్రాంతంతో బాటు వాయవ్య రాష్ట్రాల్లో భూగర్భ జలాలు కనీస స్థాయికి పడిపోయాయి. దీనివల్ల ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో పర్యావరణ ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని రకాల జంతుజాలపు ఉనికి శాశ్వతంగా కనుమరుగు అవుతోంది.

ప్రపంచవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏటికేడు క్షీణించటంతో ఆహార భద్రత పెను ప్రమాదంలో పడబోతోంది. నదులు, జలాశయాల్లోకి చేరుతున్న నీటి కంటే, ప్రజలు వాడుతున్న నీరు ఎక్కువ కావటం, అదీ సరిపోక భూగర్భ జలాలను తోడేయటంతో విశ్వవ్యాప్తంగా 21 ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు పూర్తిగా క్షీణించాయి. సౌదీ అరేబియా మొదలు పలు దేశాలు ఇప్పటికే భయంకరమైన జలసంక్షోభంలో కూరుకొని పోయాయి. 90వ దశకంలో సాగుకోసం సౌదీ అరేబియా పెద్దయెత్తున భూగర్భజలాలను తోడి, ప్రపంచంలో ఆరవ అతిపెద్ద గోధుమ ఎగుమతిదారుగా మారింది. ఇప్పుడు భూగర్భ జలాలు పడిపోవటంతో ఆ దేశం గోధుమలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. భూగర్భ జలాల వినియోగంలో మనదేశం చైనా, అమెరికా కంటే ముందుంది. పంజాబ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో నేటికీ బోరుబావుల ఆధారంగా వరి, గోధుమ సాగుచేస్తున్నారు. పంజాబ్‌లో ఏకంగా 78 శాతం రైతులు బావినీటిని వాడుతున్నారు. దేశంలో అత్యధికంగా గోధుమను పండించే రాష్ట్రాల్లో ఈ మూడు రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. ఏటికేడు తగ్గిపోతున్న భూగర్భ జలాలు, మానవ తప్పిదాల కారణంగా భూగర్భ జలాల్లోకి చేరుతున్న ఫ్లోరైడ్, ఆర్సెనిక్ వంటి హానికారకాలు, తీర ప్రాంతాల్లో భూగర్భ జల మట్టాలు తగ్గడం వల్ల, సముద్రపు ఉప్పు నీరు చొచ్చుకొని వచ్చి పంటనేలలు ఉప్పునేలలుగా మారిపోవటం, మంచినీటి కటకట ఏర్పడుతోంది. భారత్‌లో భూగర్భ జల మట్టాలు ఏటా సగటున ఒకటి నుంచి రెండు మీటర్ల చొప్పున క్షీణిస్తున్నట్లు అంచనా.

అవి 8 మీటర్ల దిగువకు పడిపోయిన జిల్లాల్లో పేదరికం రేటు మిగతా జిల్లాల కంటే తొమ్మిది నుంచి 10శాతం అధికంగా ఉందని నివేదికలు వెల్లడిస్తు?న్నాయి. భూగర్భ జలాల లభ్యత క్షీణిస్తే భారత్‌లో 25 శాతానికి పైగా సాగుభూమి తక్షణం ప్రభావితమై కరువు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిత్తడి నేలలు, నదీ ముఖద్వారాల ఆక్రమణ, పెరుగుతున్న పట్టణీకరణ, చెరువులు, ఇతర నీటి వనరుల విధ్వంసం, అతి వినియోగం భూగర్భ జలాల క్షీణతకు ప్రధాన కారణాలు. ప్రస్తుతం చాలా చోట్ల నీరు అధికంగా అవసరమయ్యే వరి, గోధుమ, చెరకు పంటలనే రైతులు ఎక్కువగా పండిస్తున్నారు. పలు రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని ఆసరాగా చేసుకొని కొందరు రైతులు అవసరానికి మించి భూగర్భ జలాలను తోడేస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. అందుబాటులో ఉన్న నీటిని అవసరం మేరకు పొదుపుగా వాడుకోవాలి. ఖరీఫ్,రబీ సీజన్‌లో ఒకే పంట పండిచే పద్ధతిని మానుకోవటం, తక్కువ నీటితోనే పండే పోషక విలువలున్న చిరుధాన్యాల సాగుకు రైతాంగాన్ని సిద్ధం చేయాలి. పలు పరిశ్రమలు ప్రమాదకర వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా నదులు, చెరువుల్లోకి వదిలిపెడుతున్నాయి. వాన నీటిని ఒడిసిపట్టి ఆయా అవసరాలకు వినియోగించుకోవాలి. తద్వారా భవిష్యత్తులో జల సంక్షోభం తలెత్తకుండా నివారించవచ్చు. నిబంధనల మేరకు వ్యర్థాలను శుద్ధి చేయని కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం పౌర సమాజం, ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాలు, స్వచ్ఛంద సంస్థలు సామాన్యులు అందరూ సమన్వయంతో కదలాలి. నీటి సంరక్షణ విషయంలో బాధ్యత యుతంగా వ్యవహరించడం తక్షణ అవసరం. నీటిని పొదుపుగా వాడుకుంటూ వృధాను అరికడుతూ వ్యర్థ జలాల్ని పునర్వినియోగిస్తూ ప్రతి వర్షం చుక్కలు సౌరక్షించుకుంటూ జల వనరులను పునర్జీవనం కల్పిస్తూ ముందడుగు వేస్తేనే మెరుగైన భవిత సాధ్యమవుతుంది.

# ఇసుక రవాణా ఎవరి వాటాలు వారివే

**- క్యాంప్ ఆఫీస్ నుంచే లిస్ట్ ఫైనల్**
**- కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమ దందా**
**- లింగల్చేడు వాగు నుంచి కోయిల్ కొండ, మహబూబ్ నగర్, నారాయణపేటకు అక్రమ రవాణా**
**- రాత్రి దర్జాగా ఇసుక కొడుతున్న.... పట్టించుకోని పోలీసులు, రెవిన్యూ, మైనింగ్ అధికారులు**
**- 60 నుంచి 70 బెంజ్ లతో దర్జాగా ఇసుక అక్రమ రవాణ**
**- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపణ**

దేవరకద్ర ప్రతినిధి, మే 03(తీన్మార్ న్యూస్): నీ వాటా... నీకిస్తాం .... మాతో కలిసిపో...పోలీస్, రెవిన్యూ అధికారుల అందర్నీ మేం చూసుకుంటాం.... మేం ఇసుక నడుపుకుంటాం..... అంటూ..... అడ్డొచ్చిన వారందరినీ మ్యానేజ్ చేసుకుంటూ..... ఎవరి వాటాలు.... వారికే ఇస్తూ.... గత నాలుగు నెలలుగా కోయిలకొండ మండలంలో ఇసుక మాఫియా కోట్లు కొల్లగొడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ఇసుక అక్రమ రవాణా విషయమై నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాము ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా, కోయిలకొండ మండలం, లింగల్చేడు వాగు నుండి గత నాలుగు నెలలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మాఫియా అని కట్టడి చేయడంలో రెవిన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రవీణ్ విమర్శించారు.

**క్యాంప్ ఆఫీస్ నుంచే....లిస్ట్ ఫైనల్**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఓ నేతకు చెందిన క్యాంపు కార్యాలయం నుండి ఈ అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి మొత్తం వ్యవహారం నడుస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఏ ఏ రోజు.... ఏ ఇసుక వాహనాలు నడపాలో.. ఏ వాహనాలు అయితే ఇసుక మామూలు ఇస్తారో....ఆ వాహనాలకు సంబంధించిన ఫైనల్ లిస్ట్




ను ఆ నేతకు సంబంధించిన ఇద్దరు వ్యక్తిగత కార్యదర్శిలు ఆ నేతకు అన్ని వ్యవహారాలు చక్కదిద్దే మరో నాయకుడు పోలీస్ డిపార్ట్మెంట్లో పలుకుబడి ఉన్న మరో మండల స్థాయి నాయకుడితో కలసి ప్రతిరోజు రాత్రి ఫైనలిస్టును రూపొందించి, కొందరి పోలీస్ అధికారులకు కొందరు రెవెన్యూ అధికారులకు పంపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తమ వద్ద ఉందని ఆయన తెలిపారు. ఈ వాహనాలు తప్ప వేరే తర్వాత వస్తే వాటిని సీజ్ చేయాలని సదరు సదరు వ్యక్తులు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమ దందా**

మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలంలో కోట్లాది రూపాయలు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న స్థానిక పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, మైనింగ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇసుక మాఫియా ఇచ్చే లంచాలకు అలవాటు పడి ఇసుక అక్రమ రవాణాకు కొందరు పోలీస్, రెవిన్యూ అధికారులు గత నాలుగు నెలలుగా సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**లింగల్చేడు వాగు నుంచి అక్రమ రవాణా**

కోయిలకొండ మండలం లింగల్చేడు వాగులు నుండి గత నాలుగు నెలలుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టమని ప్రవీణ్ విమర్శించారు. ఏదేచ్ఛగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న కొందరు అధికారులు చూసిచూడనట్టు వివరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిరోజు దాదాపు 60 నుంచి 70 భారత్ బెంజ్ లతో ఇసుక అక్రమ రవాణా చేశారని, ఈ విషయాన్ని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పలుమార్లు తాను ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి



చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**రాత్రయితే.... రచ్చ రచ్చ**

రాత్రయితే కోయిలకొండ మండలం లింగల్చేడ్ నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తు రచ్చ రచ్చ చేస్తున్న ఇప్పటివరకు ఇసుక మాఫీయాపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రవీణ్ అన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రతి రోజు దాదాపు కోటి రూపాయల విలువైన ఇసుకను ఇసుక మాఫియా అక్రమ రవాణా చేసి కోట్లు దండుకుందని ప్రవీణ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొన్ని భారత్ బెంజ్ ల ఫోటోలను ప్రదర్శించారు. ఇకనైనా

వెంటనే స్పందించి ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇసుక మాఫియాపై పిడి కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిద్దీ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సమయం లేదు మిత్రమా

**- పార్లమెంట్ ఎన్నికలు సెమీ ఫైనల్**
**- ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ**
**- స్పీడ్ పెంచిన సీఎం రేవంత్**
**- పాలమూరు నాగర్ కర్నూల్ పై ఫోకస్**
**- సీఎంకు సవాల్‌గా మారిన రెండు ఎంపీ స్థానాలు**
**- ఇంటింటి ప్రచారాలలో ఓట్ల వేట గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు**

దేవరకద్ర ప్రతినిధి, మే 03(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఇతర పార్టీల్లోని బలమైన నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. ఎన్నికల నాటికి పార్టీని మరింత పటిష్టం చేసి అభ్యర్థులను గెలిపించాలనే సీఎం రేవంత్ ఫోకస్ గా గడప గడపకు ప్రచారం, వీధుల్లో క్యాంపెయిన్, రోడ్ షోలు, కార్నర్ మీటింగులు, బహిరంగ సభలతో పాలమూరు హోరెత్తుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల నూతన ఉత్సవం ఇంటింటికీ తిరుగుతూ ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. తమని గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీలు గుప్పిస్తున్నారు. ఇంటింటి ప్రచారాలతో ఓట్ల






వేట కొనసాగిస్తున్నారు. ఓవైపు సభలు, సన్నాహక సమావేశాలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, మార్నింగ్ వాక్ లో ప్రచారం కార్యకర్తలు ఇంటింటి ప్రచారంతోపాటు సోషల్ మీడియా ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఎదుటి పార్టీ విధానాలను ఎండగట్టడంతోపాటు కరపత్రాలతో గడపగడపకు తిరుగుతున్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల నాయకులు కార్యకర్తలు ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలు తొమ్మిది రోజులే ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. మాటల తూటాలు పేల్చుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. తమ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు పనిచేసుకుంటున్నారు. పార్టీలో ప్రతిష్ట పెంచుకోవాలంటే గెలిచితీరాలని, మరోవైపు సోషల్ మీడియా, అనుబంధ సంఘాలు తమ పార్టీకి మద్దతు తెలిపాలని సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో గడపగడప గ్రామాల్లో, వార్డు లలో తిరుగుతూ కలిసి ఓటు ను అభ్యర్థిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికి పట్టిన శనిని వదిలించామని, పార్లమెంట్ ఎన్నికల్లో దేశానికి పట్టిన శనిని వదిలించాల్సిన అవసరం ఉందంటున్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



పెబ్బేరు, మే 03(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, రాంపురం గ్రామ శివారులోని ఊకచెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏడు ట్రాక్టర్లు పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# దళిత బంధు దళారుల గుండెల్లో గుబులు

**- ఇప్పిస్తామని చెప్పి దళితుల దగ్గర డబ్బులు వసూలు**

పెబ్బేరు, మే 03(తీన్మార్ న్యూస్): దళిత బంధు ఇప్పిస్తామని చెప్పి దళితుల దగ్గర డబ్బులు వసూలు చేసిన కొందరు గులాబీ నాయకుల గుండెల్లో గుబులు మొదలైంది. మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందనే నమ్మకంతో దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు ఇప్పిస్తామని కలెక్షన్లు చేసిన కొందరు పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వం మారడంతో మింగుడు పడటం లేదు. ఎన్నికల ముందు కొందరు కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని చూసుకొని దళిత బంధు ఇప్పిస్తామని కలెక్షన్లు చేశారు. అటుపిమ్మట రాజకీయ పరిస్థితులను బట్టి కాంగ్రెస్ అభ్యర్థ మేఘారెడ్డి ఓడిపోతారని, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ముందుచూపుతో బిఆర్ఎస్‌లో చేరారు. అలాంటి అవకాశవాద నాయకులు వసూలు చేసిన డబ్బులు కూడా ఎన్నికల సమయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన గెలుపుకి అవినీతి మరక అంటకూడదనే భయంతో అప్పు చేసి మరీ రిటన్ ఇవ్వాల్సి వచ్చింది. ప్రజల తీర్పు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో తొందరపడి గోడదూకిన నాయకులు మళ్ళీ వెనుక చూపులు స్టార్ట్ చేశారు. ఇదిలా ఉంటే కలెక్షన్ల గండం నుంచి బయటపడటం ఎలా అని బిఆర్ఎస్ లీడర్లు ఆలోచిస్తున్నారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక గత ప్రభుత్వం మాదిరిగా ఎమ్మెల్యేలకే ఉంటుందా లేక అధికారుల చేతిలోకి వెళుతుందా అనేది తెలియక ఏమౌంతుందో అనే భయంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎమ్మెల్యేలకు ఇవ్వకుంటే తాము వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని, లేకుంటే




రాజకీయంగా డామేజ్ అవుతామని ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నుంచి వసూలు చేసిన వారిలో కూడా అలాంటి భయమే ఉన్నా అధికారం ఉంది కనుక ఈసారి గాకుంటే మళ్ళీ సారి ఇప్పిస్తామనే కప్పదాట్లకు అవకాశం ఉన్నందున ఊపిరి పీల్చుకుంటున్నారు.

బీఆర్ఎస్ నుంచి కలెక్షన్లు చేసిన వారిలో కొందరు లీడర్లు కాంగ్రెస్‌లో చేరి పొంచిఉన్న రాజకీయ గండం నుంచి బయటపడేందుకు మార్గాలు వెదుకుతున్నట్లు సమాచారం అధికార పార్టీ అయితే రక్షణ కవచంలా ఉంటుందని భావిస్తూ పార్లమెంట్ ఎన్నికలకు ముందే గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పే యోచనలో ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. మరోవైపు కాంట్రాక్టర్ల చూపు కాంగ్రెస్ వైపు అని ప్రచారం జరుగుతోంది. డైరెక్టుగా కాంగ్రెస్ కండువా కప్పుకోవడమా లేక చేతిలో ఎమ్మెల్యే ఉన్నారు కనుక బిఆర్ఎస్‌లోనే కొనసాగుతూ లోకల్ కాంగ్రెస్ లీడర్లతో సఖ్యతగా ఉండి తమ పనులు కానిచ్చుకోవాలనే ఎత్తుగడతో ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఆ ప్రభావంతో పార్లమెంట్ ఎన్నికలనాటికి కాంగ్రెస్‌లోకి వలసలు జోరందుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# ఎన్నికలకు అంతా సిద్ధం

హైదరాబాద్, మే 3: తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసుకున్నామని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. కట్టుదిట్టమైన భద్రతతో నడుమ పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో 150 కంపెనీల కేంద్ర బలగాలు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3,32,32,318 మంది ఓటర్లు ఉన్నారని, ఓటు వేసే సమయంలో సమ్మర్ దృష్ట్యా అనేక చర్యలు తీసుకున్నామని అన్నారు. అయితే ప్రతి ఒక్క ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 నియోజక వర్గాలకు సంబంధించి 35,809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. అందులో 2,79,519 మంది సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హోమ్ ఓటింగ్ ప్రారంభమైందన్నారు.

ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని, ప్రజలందరూ అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలని అధికారులు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 నియోజకవర్గాలకు సంబంధించి మొత్తంగా 525 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల సంఘం తెలిపింది. ఇందులో రిజిస్టర్, రికగ్నైజ్డ్ పార్టీల నుండి 240 మంది అభ్యర్థులు ఉండగా, 285 మంది అభ్యర్థులు ఇండిపెండెంట్లుగా పోటీలో నిలిచారు. ఈ 285 మంది స్వతంత్ర అభ్యర్థుల కోసం 190 ఫ్రీ సింబల్స్ ఉన్నాయని, అందులో నామినేషన్ సమయంలో అభ్యర్థి మూడు ఫ్రీ సింబల్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు. అందులో ఏదో ఒక సింబల్‌ను ఎన్నికల అధికారులు కేటాయిస్తారని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగానే కొందరు స్వతంత్ర అభ్యర్థులకు జనసేన్ పార్టీ గుర్తు అయ్యిన గాజు గ్లాసును ఎన్నికల అధికారులు కేటాయించారు. తెలంగాణలో జనసేన పార్టీ పోటీ చేయకున్నా, ఆపార్టీ సింబల్‌పై పలువురు అభ్యర్థులు బరిలోకి దిగడం విశేషం.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**– ఐఎన్టీయూసి మండల అధ్యక్షుడు నన్నేపంగ శ్రీనివాస్**



నేరేడుచర్ల, మే 03(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం గ్రామం దిర్శించర్ల ఊర చెరువులో పనిచేస్తున్న ఉపాధి కార్మికులకి మంచినీటి, సదుపాయము లేక ఎండకి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మరియు ప్రథమ చికిత్స కేంద్రం లేదు ఓఆర్ఎస్ పాకెట్స్ లేవు కనుక యొక్క సదుపాయాలు కల్పించి పని చేయించాలని సంబంధిత అధికారితో మాట్లాడుతున్న అధ్యక్షులు నన్నెపంగ శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించాలని, ఎండ తీవ్రత వల్ల ఉపాధి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారికి రోజువారి వేతనం అందే విధంగా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు పంగ వెంకన్న, గుగ్గిళ్ళ మనోజు, కుర్రి లక్ష్మయ్య, ఉప్పు సైదులు, వేముల శ్రీను, నాగిరెడ్డి, వాసికార్ల కోటేశ్వరరావు, పగిడి నాగరాజు, కర్నే నాగిరెడ్డి, లక్ష్మి, సైదమ్మ, వెంకటమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో ఏఐవైఎఫ్ ది కీలకపాత్ర



నేరేడుచర్ల, మే 03(తీన్మార్ న్యూస్): భారతదేశ స్వతంత్ర సంగ్రామ చరిత్రలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ది కీలకమైన పాత్ర అని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను అన్నారు. ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ

1947కు పూర్వం ఈ దేశంలో ఉన్న యువతకు ఒక సంఘం కావాలని నాటి మేధావులు ఆలోచించి తీర్చిదిద్దన సంఘమే ఏఐవైఎఫ్ అని నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన ఐదు వేల మందిలో అత్యధిక భాగము యువజనులే ఆత్మ బలిదానం చేశారని, త్యాగాల పునాదుల మీదనే యువజన సమాఖ్య నిర్మించబడిందని, నాటి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుఅని ఏఐవైఎఫ్ చేసిన అసమాన పోరాటం చరిత్రలో లిఖించబడిందని, ఆయన గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం 30 లక్షల ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని నింపకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు నింపాల్సి ఉండగా కేవలం 60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కల్పించి యువతను మోసం చేశారని కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువతను మోసం చేసిన ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శిలోజు సురేంద్ర చారి, చిలక రాజు జయంత్, మచ్చ వరుణ్, మచ్చ రాకేష్, ఎస్కే.యూనిస్, ఎస్కే. కరీ, పుల్లయ్య, సైదాచారి, పెద్దోజుగోపి, శిరసనగండ్ల సతీష్, నరసింహ చారి లక్ష్మయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి పార్లమెంట్ కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి



నేరేడుచర్ల, మే 03(తీన్మార్ న్యూస్): నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ రేపు సాయంత్రం ఐదు 5 గంటలకి నేరేడుచర్ల పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సారధ్యంలో జరగబోయే కాంగ్రెస్ ఇండియా కూటమి పక్షాల సభను విజయవంతం చేయాలని జరిగిన మీడియా సమావేశంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు పారేపల్లి శేఖర్ రావు ధనుంజయ నాయుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు పరిధిలో ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని భారత దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అందరం కలిసికట్టుగా ఒక ప్రణాళికతో ఇంటింటి ప్రచారం చేసి నేరేడుచర్ల మండలంలో పట్టణంలో భారీ మెజారిటీ తీసుకువచ్చేందుకు మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పి తెలియజేశారు. గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో పరిపాలిస్తున్న మతతత్వ నిరంకుశ బిజెపి మోడీ పాలన అంతమొందించాల్సిన అవసరం ఉందని చెప్పి తెలిపారు. రేపు నేరేడుచర్ల పట్టణంలో గౌరవ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సారధ్యంలో జరిగే ప్రచార సభను కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీల నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రాపోలు నరసయ్య, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కట్ట రామారావు, వైస్ చైర్మన్ అలక సరిత సైది రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రమణారెడ్డి, కాంగ్రెస్ సిపిఎం సిపిఐ నాయకులు రణపంగా నాగయ్య, జ్యోతి బాబు, ఆకారం వెంకటేశ్వర్లు, రావుల సత్యం, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీనివాస్, లక్ష్మీ, చిలక రాజు శ్రీనివాస్, సైదా నాయక్, దోరీపల్లి రవి, నన్నె పంగా శ్రీను, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు నమ్మి మోసపోవద్దండి

**– మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్ యాదవ్**





ఆత్మకూరు, మే 03(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, దేవరపల్లి గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి చల్లా వంశీ చందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వైర్లు చోరీ



ఇబ్రహీంపట్నం, మే 03(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పరగూడ గ్రామంలోని వ్యవసాయం బావుల వద్ద గుర్తు తెలియని దుండగులు బోర్ మోటార్ల విద్యుత్ వైర్ల చోరీకి పాల్పడినట్లు రైతులు తెలిపారు. శుక్రవారం ఉదయం రైతులు పొలానికి నీరు పెట్టేందుకు కరెంటు స్టార్టర్ వద్దకు వెళ్లి చూసేసరికి స్టార్టర్ నుండి మోటార్ వరకు ఉండే కరెంటు వైర్లను కట్ చేసి దొంగిలించకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రెండు రోజుల కింద కూడా ఇదే విధంగా ఇతర బావుల వద్ద విద్యుత్ వైర్ల చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికీ గ్రామంలో సుమారు 30 బోరు మోటార్లకు సంబంధించిన కరెంటు వైర్లను దొంగతనం చేయడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయ పనులు ముగించుకొని వెళ్లిన అనంతరం అర్ధరాత్రి వేళలో గుర్తు తెలియని దుండగులు ఈ తరహా చోరీలకు పాల్పడుతున్నారని అన్నారు. బావుల వద్ద భద్రత లేకపోవడం అదునుగా చేసుకునే దుండగులు ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని స్థానిక పోలీసులు చోరీకి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



# మూలమలలో జోరుగా గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం





ఆత్మకూర్, మే 03(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం, మూలమల గ్రామంలో శుక్రవారం రోజు మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపు మేరకు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారితో విజయం సాధిస్తామని అన్నారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారితో విజయం సాధిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఏ సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైకా సహదేవ్, ఎంపిటిసి లక్ష్మన్న, గజేంద్ర రెడ్డి, యుగంధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గడ్డం సహదేవ్, నరేష్, ముష్టి కురుమూర్తి, తెలుగు ఆనంద్, కాశీం సిపిఐ నాయకులు సి.మోష, యువ నాయకులు పి.ఆనంద్ కుమార్, ఎంకె రాము, సి.శేఖర్, సైకిల్ షాప్ శేఖర్, లాభాన్, టిరాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**– మరోసారి ఎంపీగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకుందాం**



ఆత్మకూర్, మే 03(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రం, బాల కిష్టాపూర్ జూరాల గ్రామాలలో శుక్రవారం రోజు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కృషి కోసం ప్రచారంలో భాగంగా మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింట ప్రచారం చేపట్టారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, ఆత్మకూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, జెడ్పిటిసి శివరంజని, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే సూచన**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 03(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షిస్తూ ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, నోడల్ అధికారుల విధి విధానాల మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనేలా, ఓటింగ్ శాతం పెరిగేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని, పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల మెటీరియల్ సిద్ధంగా ఉంచాలని, ఎన్నికల సిబ్బందిని తరలించే వాహనాల ఫిట్ నెస్ పరీక్షించి సిద్ధం చేయాలని, ఎన్నికల కోడ్ పర్యవేక్షించే టీములు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, "సి"విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, " సువిధ " యాప్ ద్వారా రాజకీయ సభలు, ర్యాలీలు, వివిధ శాఖలు ఇవ్వాల్సిన అనుమతులను నిబంధనల ప్రకారం సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారము జప్తు చేసిన నగదు, వస్తువులను స్క్వాడ్ టీములు, పోలీస్ అధికారులు సమన్వయంతో సీజర్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. నియోజకవర్గాలకు సంబంధించిన ఎంసిసి టీములు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తాగునీరు సౌకర్యం, నీడ, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, సెలైన్ కిట్, ఓఆర్ఎస్. పాకెట్స్ ఉంచాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రత్యేకంగా దివ్యాంగులకు వీల్ చైర్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. హీట్ వే ఉంది కాబట్టి అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక




మల్హార్ రావు: ఒక సిరాచుక్క లక్ష మొదళ్లకు కదలికని సమాచారహక్కు చట్టం రక్షణ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రములో మాట్లాడారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని మే 3వ, తేదీన యునెస్కో మొదట నిర్వహించిందన్నారు. ఆఫ్రికా ఖండంలోని నమీబియా దేశపు విండో హాక్ నగరంలో 1991,ఏప్రిల్ 29 నుండి, మే 3 వరకు నిర్వహించిన సమావేశంలో పత్రికాస్వేచ్ఛకు సంబంధించిన పలు తీర్మానాలను చేశారని చెప్పారు. స్వేచ్ఛాయుతమైన స్వాతంత్ర మైన ప్రపంచ వ్యాప్తంగా బహుళ జాతులను సమన్వయానికి మాధ్యమంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి ఆర్థిక అభివృద్ధిని పౌరుల ప్రాథమిక హక్కు అయినా పత్రికా స్వేచ్ఛను పరిఢ విల్లడం అవసరమన్నారు.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రపంచ పత్రికా దినోత్సవం డిసెంబరు 1993 ప్రకటించింది.ఐక్యరాజ్య సమితి 19 ఆర్టికల్ లో నే ,పత్రికా స్వేచ్ఛను, సంబంధించిన మూలాలను ఇమిడి ఉన్నాయని తెలిపారు.బావ స్వేచ్ఛ ప్రకటన స్వేచ్ఛగా అభిప్రాయాలను కలిగి ఉండటం ప్రపంచంలో పత్రిక పౌరుని ప్రాథమిక హక్కని, ఈ హక్కులను ఇతరులు దయాదాక్షిణ్యాలతో వచ్చినవి కావని, జన్మ సొంతం సిద్ధంగా మన రాజ్యాంగంలో కూడా ప్రాథమిక హక్కులను చర్చించి రాజకీయాల్లోనే పరిపాలన లోనూ స్వచ్ఛతను విలసిల్లడానికి పరిగెత్తు కాలంలో సమాంతరంగా ప్రజలకు ముంగిటికి వార్తలను అందించే విలేకరులు పత్రికా స్వేచ్ఛ ప్రతి సమాజానికి వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనదన్నారు. దేశంలో కానీ సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించి ఉంటే ఆ సమాజానికి అంధకారంలోకి ,నెట్టిన పత్రికాస్వేచ్ఛ పారదర్శకతను తద్వారా సుపరిపాలన పెంపొందించింది.పత్రికా స్వేచ్ఛను అనుసంధానము చేసే వారధి వంటిదని, జాతుల సంస్కృతులను మధ్య భావ మార్పిడికి వంటి అభివృద్ధి కి, పత్రికాస్వేచ్ఛ తప్పనిసరి , స్వేచ్ఛ, కోసం ,ప్రజల కోసం పత్రికా స్వేచ్ఛ కోసం కృషి చేస్తున్నన్నారు.

# పోలింగ్ కేంద్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి

**– జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ మైక్రో అబ్జర్వర్లకు సూచన**






భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 03(తీన్మార్ న్యూస్): పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, నివేదికలను సకాలంలో పంపాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో భువనగిరి పార్లమెంటు పరిధి లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన 400 మంది మైక్రో అబ్జర్వర్ల అవగాహన (వీరంతా బ్యాంక్, ఎల్ఐసి, పబ్లిక్ సెక్టార్స్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన సిబ్బంది) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నడిచేలా మైక్రో అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, అనెగ్జర్ –28 ప్రకారం 18 అంశాలకు చెందిన వాటిపై ఎప్పటికప్పుడు నివేదికలు జనరల్ అబ్జర్వర్ కు నేరుగా పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని, పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధి విధానాలు అమలు అవుతున్నాయా లేదా పరిశీలించాలని, మాక్ పోల్, ఈవిఎం యంత్రాల సీల్, అభ్యర్థికి సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17–ఏ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తి అయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగితే జనరల్ అబ్జర్వర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ కదారి నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి అవగాహన కల్పించారు.



# రూ. 23 లక్షల విలువైన బంగారు, వజ్రాల చెవి కమ్మలు రూ. 2,300కే

హైదరాబాద్ : వివిధ కంపెనీలు సేల్స్ పెంచుకొనేందుకు ఆన్ లైన్ షాపింగ్ లో భారీ ఆఫర్లు ప్రకటించడం అందరికీ తెలిసిందే. పండగల వేళ కొన్ని సంస్థలైతే దాదాపు 80 శాతం దాకా కూడా డిస్కౌంట్లు ఇస్తుంటాయి. కానీ మెక్సికోకు చెందిన ఓ కస్టమర్ కు మాత్రం అంతకు వెయ్యి రెట్ల జాక్ పాట్ తగిలింది! అతను కలలో కూడా ఊహించని విధంగా రూ. లక్షల విలువ చేసే ఆర్డర్ జస్ట్ వేల రూపాయలకే సొంతమైంది. అదే సమయంలో ఆ కంపెనీ చేసిన చిన్న పొరపాటుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మెక్సికోకు చెందిన రిజిలియో విల్లాల్రియల్ గతేడాది 'కార్టియర్' అనే ఫ్రెంచ్ జువెలరీ సంస్థ వెబ్ సైట్ తెరిచి విండో షాపింగ్ చేస్తున్నాడు. అంటే వాటి ధరలు ఎలా ఉన్నాయో చూస్తున్నాడన్నమాట. కానీ అందులో 142 వజ్రాలతో పొదిగిన బంగారు చెవి కమ్మల ధర కేవలం 13.85 డాలర్లు మాత్రవే అని రాసి ఉన్న ఆఫర్ కు ఉబ్బితబ్బిబయ్యాడు.

వెంటనే రెండు జతల చెవి కమ్మలకు ఆన్ లైన్ పేమెంట్ చేసి ఆర్డర్ పెట్టాడు. తన ఆర్డర్ కోసం ఆతృతగా ఎదురు చూడటం మొదలు పెట్టాడు. అయితే ఈ ఆర్డర్ ను చూసి కంపెనీ కంగుతిన్నది. వెబ్ సైట్ లో రేటు ఎంటర్ చేసేటప్పుడు టైపింగ్ లో చిన్న పొరపాటు జరిగిందని గుర్తించింది. ఈ విషయాన్ని కస్టమర్ కు తెలియజేసింది. వాటి జత అసలు ధర 14,000 డాలర్లని తెలిపింది. తాము పొరపాటు చేసినందున రెండు జతల కమ్మల ఆర్డర్ ను క్యాన్సిల్ చేసి అందుకు బదులుగా కన్సొలేషన్ బహుమతి అందిస్తామని ఆఫర్ ఇచ్చింది. కానీ రిజిలియో ఈ ఆఫర్ ను తిరస్కరించాడు. తాను ఆర్డర్ పెట్టిన రెండు జతల కమ్మలను డెలివర్ చేయాల్సిందేనని పట్టుబట్టాడు. దీనిపై



మెక్సికో వినియోగదారుల పరిరక్షణ ఏజెన్సీని ఆశ్రయించాడు. దీంతో నెలలపాటు జరిగిన వాదనల అనంతరం కార్టియర్ సంస్థ వెనక్కి తగ్గింది. అతని ఆర్డర్ ను తాజాగా డెలివర్ చేసింది. చెవి కమ్మల అందమైన ప్యాకింగ్ ఫొటోలను రిజిలియో సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. తన తల్లికి ఒక జత చెవి కమ్మలను ఇచ్చానని.. మరో జతను తన వద్దే ఉంచుకున్నానని చెప్పాడు. అయితే రిజిలియో వ్యవహరించిన వైఖరిపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు యూజర్లు అతను చేసిన దాంట్లో తప్పేమీ లేదని వాదించారు. మరికొందరు మాత్రం అతన్ని విమర్శిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కంపెనీ చేసిన సాధారణ పొరపాటు ద్వారా అనుచితంగా లబ్ధి పొందడం బాగోలేదని అంటున్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో హోమ్ ఓటింగ్

కమ్మర్ పల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం హోమ్ ఓటింగ్ నిర్వహించినట్లు తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. చౌట్ పల్లి, అమీర్ నగర్, హాస కొత్తూర్, కమ్మర్ పల్లి, నాగపూర్ గ్రామాల్లో హోమ్ ఓటింగ్ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. రూట్ నెంబర్ 9 లో భాగంగా ఐదు గ్రామాల్లో కలిపి 15 మంది ఓటర్లకు గాను 14 మంది ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఒక ఓటర్ ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడంతో ఓటు హక్కు వినియోగించుకోలేదని ఆయన స్పష్టం చేశారు. చౌట్ పల్లి లో ఇద్దరూ, అమీర్ నగర్ లో ఒకరు, హాస కొత్తూర్ లో ఇద్దరూ, నాగపూర్ లో ముగ్గురు, కమ్మర్ పల్లి లో ఏడుగురికి గాను ఆరుగురు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ఓటింగ్ గోప్యతను పాటిస్తూ పూర్తి పారదర్శకంగా హోమ్ ఓటింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు,



పోలింగ్ ఆఫీసర్ గోపి, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ సంజయ్, ఓపిఓ రాందాస్, యంవో శైలేష్ శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శాంతి కుమార్, గంగా జమున, సంధ్య, శ్రీలత, నరసయ్య, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాక్షసుడి వేషం వేసిన బాలుడి గొంతు కోసి హత్య..

హైదరాబాద్ : ఒక యువకుడు కాళికా దేవి వేషం వేశాడు. కత్తి చేతపట్టిన అతడు రాక్షసుడి పాత్ర పోషించిన బాలుడి గొంతు కోసి హత్య చేశాడు. ఇది చూసి అక్కడి వారు షాక్ అయ్యారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బంభియాన్‌పూర్ గ్రామంలోని సుభాష్ సైనీ ఇంట్లో బుధవారం భాగవత కథా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు పలు దేవతల వేషధారణలో నటించారు. అయితే కాళికా దేవి పాత్ర పోషించిన 14 ఏళ్ల బాలుడు ఉన్నట్టుండి చేతిలోని కత్తితో రాక్షసుడి వేషం వేసిన 11 ఏళ్ల బాలుడి గొంతు కోశాడు. ఆ బాలుడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. నిందితుడైన 14 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని ప్రశ్నించిన తర్వాత జువెనైల్ కోర్టులో ప్రవేశపెడతామని



పోలీసులు వెల్లడించారు. మరోవైపు రాక్షసుడి ప్రాతలో ఉన్న బాలుడ్ని బెదిరించేందుకు త్రిశూలం వినియోగించాలని కాళీ వేషం వేసిన బాలుడికి సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే త్రిశూలం లభించకపోవడంతో పదునైన కత్తిని అతడు తీసుకువచ్చినట్లు పోలీసులకు చెప్పారు.

# రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రం చేస్తాం

**-- కోడ్ రాకముందే ప్రతిపాదన తయారు చేశాం**

**– ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

రామగిరి: రామగిరి ఖిల్లాను పెద్ద పర్యాటక కేంద్రంగా చేస్తామని, ఎన్నికల కోడ్ రాకముందే ప్రతిపాదనలు పంపామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరిఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలసి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఏమైనా సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం అని అన్నారు అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో పాటు ఆశీర్వాదంతోని ఇక్కడ నిరుద్యోగ సమస్యను అడ్రస్ లేకుండా చేసి ఉద్యోగాలు వచ్చేటట్లు పని చేస్తానని మాట ఇస్తున్నానీ అన్నారు. అలాగే



మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారు మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. అలాగే స్వర్గీయ శ్రీపాద రావు, కాక వెంకటస్వామి చాలా మంచి స్నేహితులనీ, వారిలాగే అభివృద్ధికి కంకణ బద్ధుడనై పని చేస్తానని మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి సి నాయకులు ఎంపీపీ, ఎంపీటీసీలు, లు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అనుమతులు లేనిదే మట్టి తవ్వకాలు

**– పట్టించుకోని సంభందిత శాఖ అదికారులు**

జుక్కల్: మండలంలోని జుక్కల్ జీపీ పరదిలోని సిద్దాపూర్ గ్రామ చెరువు నుండి అక్కమ మట్టి తవ్వకాలు అక్రమదారులకు అడ్డగా మారింది. ప్రతి ఎటా మట్టి మాఫియా దారులు రైతుల పేరుతో మట్టిని వేల రూపాయలకు అమ్మకాలు చేసి చెరువులను గుల్ల చేస్తున్నారు. సంభందిత ఇరిగేషన్ , రివేన్యు శాఖల వారికి సంభంగం ఉన్నప్పడికి పట్టించుకోక పోవడం మండల వానులలో పలులఅనుమావాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ప్రోద్భలంతో ఈ తంతు కొన సాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక టిప్పర్ దూరం పట్టి రేటు ఫిక్స్ చేసారు అక్రమదారులు, ట్రాక్టర్ల సహయంతో వ్యవసాయ రైతులో క్షేత్రాలలో వేస్తున్నామని నమ్మ బలికి వ్యవహరాలు చక్క బెడుకున్నారు.

పక్కరాష్ట్రాలకు చెరువు మట్టి తరలింపు: బంగారం లాంటి చెరువు నల్ల మట్టిని పక్కనే ఉన్న మహరాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిభందనలు ఉల్లంగిస్తున్న సంభందిత శాఖలు నిద్ర మత్తు విడటం లేదు.

నిభందనలు: మట్టి తవ్వాలంటే ముందుగా నీటీ పారుదల శాఖకు మట్టి తవ్వకాలు చేస్తామని దరఖాస్తు చేసుకోవాలీ, తదనంతరం రివేన్యు



శాఖ చెరువు లోపలి స్థలం పరిశీలించి మట్టి ని త్వకాలకు లోతు, దూరం మెదర్ మెంట్ చేసి హద్దులు పాతిన దాంట్లో నుండి మట్టి తవ్వకాలు సంభందిత ఇరిగేషన్ శాఖ సూపర్ వైజర్ పర్యవేక్షణలో తవ్వకాలు నిర్వహించాలీ. ఎన్ని ట్రిప్పులు తరలించారో వివరాలను రికార్డులో నమ్మేదు చేయాలీ. కానీ ఇటన్నిటికి తుంగలో తొక్కి అనుమతులు లేకుండానే యదేచ్ఛంగా మట్టిని తవ్వకాలు చేసి లక్షల రూపాయల ప్రకృతి సంపదను దోచుకోవడం ప్రజలు అగ్రహిస్తున్నారు. ఇప్పడికైన జిల్లా కలెక్టర్ అక్రమ చెరువు మట్టి తవ్వకాలు చేస్తున్న మాఫీయా పైన చర్యల్నుచేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**– పిఓ ఎపిఓ ట్రైనింగ్ లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్**

రామగిరి: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన పిఓ/ఏపిఓలకు ఈవిఎం, వివి ఫ్యాట్, బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ల పై పోలింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి హనుమ నాయక్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని సెంటినరి కాలని జె ఎన్ టి యు కళాశాలలో పిఓ,ఎపిఓ అధికారులకు గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమం లో పాల్గొనీ మాట్లాడారు.. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నియమ నిబందనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ఫ్యాట్ ల కనెక్షన్లు వాటి పని తీరు రిపేరు వస్తే తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించినారు. అలాగే మంథని నియోజకవర్గంలోని అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపి ఎన్నికకు 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అలగే నోట తో పాటు 43 మంది ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్స్ ఉపయోగించటంలో తర్ఫీదు పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ నోడల్ అధికారి కమాన్ పూర్ తహశీల్దార్,




ఎండి అరీఫోద్దీన్, రామగిరి తహశీల్దార్ బి రాంచందర్ రావు, నాయబ్ తహశీల్దార్ కమాన్ పూర్ సుదాటి కోటేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనర్స్ గోపు రవీందర్ రెడ్డి, హరి ప్రసాద్, భరత్ రెడ్డి, రాజేశ్వర్ రావు తదితరుల తో పాటు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఆవశ్యకతపై కరపత్రాల ఆవిష్కరణ

ఆర్మూర్ : రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఓటు ఒక వజ్రాయుధం కరపత్రాలను శుక్రవారం డిస్ట్రిక్ట్ ఇమ్యునేజేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని , 85 వయసు దాటిన వయోవృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎలక్షన్ కమిషన్ కల్పిస్తుందని ఆయన తెలిపారు. రోటరీ సేవలు స్ఫూర్తిదాయకయం సందర్భంగా రోటరీ కార్యవర్గాన్ని వారిని అభినందించారు

# విధుల్లో నిర్లిప్తత పనికిరాదు

**– అటవీశాఖ జిల్లా అధికారి కృష్ణ**

ఆళ్ళపల్లి: అటవీశాఖ ఉద్యోగులకు విధుల పట్ల నిర్లిప్తత పనికిరాదని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని భద్రాద్రి కొత్తగూడెం అటవీశాఖ జిల్లా అధికారి కృష్ణ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం ఈస్ట్, సౌత్, చింతోళ్లగుంపు ఈస్ట్ బీట్లలో ఫారెస్ట్ ట్రెంచ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిన్నెరసాని పరివాహక వైల్డ్ లైఫ్ పరిధిలోని అడవుల్లో చెట్లను నరకడం, జంతువులను వేటాడటం చేయొద్దని, ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శాఖా పరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమంగా కలపను తరలించే వారిపై, వాహనాలపై సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని



తెలిపారు. వేసవి దృష్ట్యా జంతువులకు దాహార్తిని తీర్చేందుకు నీటి సౌకర్యం కల్పించాలని సిబ్బందికి చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అడవుల్లో ఎరగడి పెట్టకూడదన్నారు. డీ.ఎఫ్.ఓ వెంట కిన్నెరసాని వైల్డ్ లైఫ్ ఎఫ్.డీ.ఓ బాబు నాయక్, కె.నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ లో హోరా..హోరీ

హైదరాబాద్, మే 3 : హైదరాబాద్ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మజ్లిస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం నామ మాత్రంగా ప్రచారం చేస్తుంది.లోక్ సభ ఎన్నికల( నేపథ్యంలో అభ్యర్థుల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. విమర్శలకు ప్రతి విమర్శలు, సవాళ్లకు ప్రతి సవాళ్లతో ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతుంది. అయితే ఈ పరిస్థితి ప్రస్తుతం హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎక్కువగా కనిపిస్తుంది. సాధారణంగా హైదరాబాద్ సెగ్మెంట్ లో మజ్లిస్ డామినేషన్ ఏళ్లుగా కొనసాగుతుంది. కాగా ఎన్నికల సమయంలో ప్రతిసారీ ఇక్కడ ఎంఐఎం పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, హైదరాబాద్ లో అనేక సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని, మజ్లిస్ పార్టీకి ఓట్లు వేసినంత కాలం ఈ సమస్యలు ఈ ప్రాంత ప్రజలను ఇలానే పిడుస్తాయని ప్రత్యర్థి పార్టీల నేతలు ఆరోపిస్తుంటారు. కానీ ఈసారి ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థులు గతానికి భిన్నంగా ప్రచారం చేస్తున్నారట. ఓ వైపు మజ్లిస్ పార్టీ పై విమర్శలు చేస్తునే.. మరోవైపు తాము గెలిస్తే హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారట. బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగిన గడ్డం శ్రీనివాస్ యాదవ్, గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(ని కలిసి తనకు గోషామహల్ టికెట్ వచ్చేలా చూడాలని గడ్డం శ్రీనివాస్ యాదవ్ వేడుకున్నారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. అసదుద్దీన్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఫొటోలు కూడా సామాజిక మధ్యమాల్లో ఆ మధ్య చక్కర్లు కొట్టాయి. అయితే ఇప్పుడు అవన్నీ మరిచి శ్రీనివాస్ యాదవ్ అసదుద్దీన్ పై ఒక రేంజ్ లో విరుచుకుపడుతున్నారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... అసదుద్దీన్‌ను బంగాళా ఖాతంలో పడేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇన్నాళ్లు హైదరాబాద్ ప్రాంతాన్ని శాసిం చిన మజ్లిస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఇటు బీజేపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లతాపై సైతం అదే స్థాయిలో ఆరోప ణలు చేశారు. మహమ్మారి కరోనాతో ప్రజలు కొట్టుమిట్టాడుతూ ఉంటే విరించి ఆస్పత్రి ప్రజల ప్రాణాలను పిండుకు తిందని, అలాంటి మాధవి లతా నీతి, ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటు మాధవి లతా కూడా మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. పాదయాత్రలతో ఆమె పాతబస్తీని చుట్టేస్తున్నారు. ఆశ్చర్యంగా ఇటు హిందువులతో పాటు అటు ముస్లిం ఓటర్లకు కూడా దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ సెగ్మెంట్ లో ఇంకా సైలెంట్ మోడ్ లోనే ఉంది. ప్రత్యర్థులు కనీసం కాంగ్రెస్ పార్టీని ఇక్కడపరిగణనలోకి కూడా తీసుకోవడం లేదు. ఇప్పటి వరకైతే బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్ మధ్య మాత్రమే హోరాహోరీ పోటీ నడుస్తుందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వలీహుళ సమీర్ పేరును అధిష్టానం ఖరారు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇంకా ప్రచారం ప్రారంభించలేదు.ఏది ఏమైనప్పటికీ హాట్ సెగ్మెంట్ గా మారిన హైదరా బాద్ లోక్ సభ స్థానంలో ఈసారి ఎవరు గెలుస్తారో వేచి చూడాలి.

# కారుకు గుర్తుల భయం...

హైదరాబాద్, మే 3: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. అన్ని ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రిపీట్ చేయాలని కాంగ్రెస్ భావిస్తుండగా.. సీట్ల సంఖ్య పెంచుకోవాలని బీజేపీ యోచిస్తోంది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని కప్పిపుచ్చుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. గులాబీ బాస్ కేసీఆర్ బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి తమ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం ముమ్మరం చేశారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి ఒక విషయం మాత్రం టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ గులాబీ దళంలో ఇదే గుబులు కనిపిస్తోంది.ప్రతి ఎన్నికల్లో పార్టీల గుర్తులు చాలా కీలకం. ఆ గుర్తులను చూసే ప్రజలు ఓట్లు వేస్తుంటారు. ఒకే రకమైన గుర్తులుంటే చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. ముఖ్యంగా వృద్ధులకు ఇబ్బంది కలుగుతుంది. తాము వేయాల్సిన పార్టీకి బదులు.. తికమకకు గురై వేరొక పార్టీకి వేసే ప్రమాదముంది. బీఆర్ఎస్‌లో ఇప్పుడు ఇదే టెన్షన్ పెడుతోంది. బీఆర్ఎస్ ఎన్నికల గుర్తు కారును పోలిన గుర్తులు చాలా ఉన్నాయి. వాటిలో రోడ్డు రోలర్, చపాతీ మేకర్ వంటివి అచ్చం కారులాగే కనిపిస్తాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కలవరపాటుకు గురి చేసిన ఈ గుర్తులు మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లోనూ అభ్యర్థులను బయపెడుతున్నాయి.సికింద్రాబాద్‌లో యుగతులసి పార్టీ అభ్యర్థి శివ కుమార్‌కు రోడ్డు రోలర్ గుర్తును కేటాయించారు. ఈవీఎం మెషీన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కారు గుర్తు నాలుగో స్థానంలో ఉ



ండగా.. రోడ్డు రోలర్ గుర్తు 5వ స్థానంలో ఉంది. పోలిన గుర్తులు ఒకే చోట ఉండటంతో ఓటర్లు కన్ఫ్యూ?జ్ అయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓ స్వతంత్ర అభ్యర్థికి చపాతీ మేకర్ గుర్తును కేటాయించారు. అది కూడా కారు గుర్తును పోలి ఉండటంతో బీఆర్ఎస్ అభ్యర్థికి టెన్షన్ మెదలైంది.అయితే కారును పోలిన గుర్తులను రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం తిరస్కరించింది. ఫ్రీసింబల్స్‌ను తొలగించలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయంతో గులాబీ దళంలో ఎప్పటిలాగే ఈసారి కూడా గుబులు మొదలయింది.

# టెన్త్ సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, మే 3: తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు.తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది.

జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజుల చెల్లింపుకు మే 16వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చు.

విద్యార్థుల పరీక్ష ఫీజులను హెడ్‌మాస్టర్లు మే 17వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయాల్లో జమ చేయాల్సి ఉంటుంది. మే 20వ తేదీ లోపు నామినల్ రోల్స్‌ను ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. మే 22లోగా డిఈఓలు నామినల్ రోల్స్‌ను పరీక్షల డైరెక్టరేట్‌కు పంపించాల్సి ఉంటుంది.రూ.50 ఆలస్య రుసుముతో సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సంబంధిత సబ్జెక్టు పరీక్షకు రెండు రోజుల ముందు కూడా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు చెల్లించవచ్చు. అలా ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజుల్ని చెల్లించిన వారి నామినల్ రోల్స్ జూన్ 14వ తేదీన ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఆలస్య రుసుముతో పరీక్షలకు హాజరైన విద్యార్థుల నామినల్ రోల్స్‌ను డిఈఓలు జూన్18లోగా పంపాల్సి ఉంటుంది.

పరీక్ష ఫీజులు ఇలా...

అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మూడు సబ్జెక్టుల వరకు రూ.110 ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ పరీక్షలకు హాజరైతే రూ.125 చెల్లించాలి.పరీక్షల నిర్వహణ షెడ్యూల్‌లో ప్రకటించిన తేదీల్లో ఏవైనా పబ్లిక్ హాలీడేలు వస్తే మరుసటి రోజుకు గడువు వర్తిస్తుంది. ఫీజుల చెల్లింపుకు ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు.

పరీక్షల షెడ్యూల్ ఇలా...

జూన్ 3వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్షల్ని నిర్వహిస్తారు. మూడో తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, కంపోజిట్ పేపర్ 1, కంపోజిట్ కోర్సుల పరీక్షలు జరుగుతాయి. కంపోజిట్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు నిర్వహిస్తారు. జూన్ 5వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, జూన్ 6న థర్డ్ లాంగ్వేజ్, జూన్ 7నమ్యాథ్స్, జూన్ 8న ఫిజికల్ సైన్స్, జూన్ 10న బయాలజీ, జూన్ 11న సోషల్, జూన్ 12న ఓరియంటల్ సబ్జెక్టుల్లో పేపర్ 1( సంస్కృతం, అరబిక్), జూన్ 13న ఓరియంటల్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్షలు నిర్వహిస్తారు.

# బీసీ రిజర్వేషన్ల ఎత్తివేసేందుకు భాజపా కుట్ర

## – ఈనెల 5న హైదరాబాదులో బీసీల రాజకీయ మేధో మదన సదస్సు
## – బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ మే 3: ఓబీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని అందులో భాగంగానే అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించి బీసీలకు కల్పించలేదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కల్పించకుండా,

మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట కల్పించకుండా చేయడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం బీసీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రస్తుతం జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొంటున్న బిజెపి అగ్ర నేతలు మోదీ, అమిత్ షా, నడ్డాలు అరవై శాతం జనాభా ఉన్న ఒబీసీలకు భరోసా ఎందుకు కల్పించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు కులగనన చేయాలని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్న బీసీ కులగలను అంశాన్ని కనుమరుగు చేయడానికి కుట్ర చేస్తున్నారని సామాజిక రిజర్వేషన్లను పొమ్మనకుండా భాజాప ప్రభుత్వం పొగ పెడుతుందని జాజుల ఫైర్ అయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు

కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకూర్మ బీసీ నాయకులు వరికుప్పల మధు మహేష్ మీరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కర్ణాటకలో సెక్స్ స్కాండల్ దుమారం

బెంగళూరు, మే 3: ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కర్ణాటకలో సెక్స్ స్కాండల్ కేసు దుమారం రేగుతోంది. మాజీ ప్రధాని మనువడు, జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మీద లైంగిక ఆరోపణలు వెల్లువెత్తడమే కాకుండా దానికి సంబంధించిన ఆధారాలు బయటకు వచ్చాయి. ఇతని మీద కేసులు కూడా నమోదయ్యాయి. దీంతో ఈ విషయాన్ని కర్ణాటక ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ప్రజ్వల్ కేసుకు సంబంధించి ప్రత్యేక సిట్ బృందాన్ని నియమించింది. ఇప్పటికే ఇతన్ని జేడీ (ఎస్) పార్టీ ను బహిష్కరించారు. దానికి తోడు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అతను పాల్గొనకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు తాజాగా ఇతని మీద లుక్ అవుట్ నోటీసులు అరీ చేశారు. లైంగిక ఆరోపణలు బయటకు వచ్చిన తర్వాత ప్రజ్వల్ జర్మనీ పారిపోయాడు. అందుకే ఇప్పుడు సిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఇమ్మిగ్రేషన్ పాయింట్లకు లుక్ అవుట్ నోటీసులు పంపించింది.ప్రజ్వల్ రేవణ్ణను ఇండియా తిరిగి రప్పిస్తామని చెబుతోంది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటికే అక్కడి ప్రభుత్వం ఐపీఎస్ బి.కె.సింగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దీంట్లో ఇద్దరు మహిళా ఎస్పీలు కూడా ఉన్నారు. ప్రజ్వల్ సెక్స్ స్కాండల్ కేసులో ప్రభుత్వం జోక్యం చేసుకోదని చెప్పేసింది. ఇక సిట్ టీమ్ వీడియోలకు సంబంధించిన పెన్‌డ్రైవ్‌లను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ విభాగానికి పంపుతారు. మిగిలిన ఆధారాలను సేకరిస్తారు. వీటిల్లో కనుక నిజాలు నిరూపితం అయితే ప్రజ్వల్‌ను సిట్ టీమ్ ఇండియా తీసుకు వస్తుంది. అయితే ఈ కేసును ఏళ్ల ఏళ్ళు సాగదీయకుండా తొందరగా విచారణ జరిగేలా ఆదేశాలు జారీ చేశామని చెప్పారురాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర. అంతేకాదు ఈ కేసులో అవసరమైతే బాధితులు, ఫిర్యాదుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని తెలిపారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు నోటీసులు...

బెంగళూరు, మే 3: లైంగిక వేధింపుల అంశం కర్ణాటక రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. జేడీఎస్ ఎంపీ, మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ నిందితుడిగా ఉన్న ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక హోం మంత్రిత్వ శాఖ ఆయనకు లుకౌట్ నోటీసులు జారీ చేసింది.ఈ మేరకు హోం మంత్రి జి పరమేశ్వర కీలక ప్రకటన చేశారు.

స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఒకవేళ ఆయన విచారణకు హాజరుకాకపోతే ఎక్కడున్నా అరెస్ట్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే వారం రోజుల పాటు గడువు కావాలంటూ రేవణ్ణ విజ్ఞప్తి చేయగా...అందుకు సిట్ అంగీకరించలేదు. తక్షణమే విచారణకు హాజరుకావాలని తేల్చి చెప్పింది. తనను లైంగికంగా వేధించారంటూ ఓ మహిళ పెట్టిన కేసుతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ప్రజ్వల్ రేవణ్ణతో పాటు ఆయన తండ్రి ఊఆ రేవణ్ణపైనా ఇవే ఆరోపణలు వచ్చాయి. ఇంట్లో వంట మనిషిగా చేసిన బాధితురాలు మరి కొన్ని సంచలన ఆరోపణలు చేసింది. తనతో పాటు తన కూతురినీ ఇలానే ఇబ్బంది పెట్టారని, వీడియో కాల్స్‌లో వేధించారని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఇందుకు సంబంధించిన కొన్ని వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే కర్ణాటక హోం శాఖ సీరియస్ అయింది. వెంటనే వచ్చి హాజరు కాకపోతే అరెస్ట్ తప్పదని స్పష్టం చేసింది. అయితే...ప్రజ్వల్ రేవణ్ణ తరపున న్యాయవాది మాత్రం ఈ కేసులోని అన్ని కోణాలనూ పరిశీలించాల్సిన అవసరముందని వాదిస్తున్నారు. రేవణ్ణ అడిగినట్టుగా వారం రోజుల సమయం ఇస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని చెబుతున్నారు. విచారణలో ఎలాంటి అవకతవకలు జరగవని వివరిస్తున్నారు. అంతే కాదు. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన వీడియోల్లో ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ కాదని, ఎవరో కావాలనే మార్ఫింగ్ చేశారని ఆరోపించారు. ఇప్పటికే విచారణకు అన్ని విధాలుగా సహకరిస్తున్నట్టు వెల్లడించారు. అయితే...ఈ ఆరోపణలతో రాష్ట్ర రాజకీయాలు భగ్గుమన్నాయి. బీజేపీ, జేడీఎస్ కలిసి ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడుతోంది. ప్రధాని నరేంద్రమోదీని టార్గెట్ చేసి విమర్శలు సంధిస్తోంది. ఏ నేతనైతే ప్రధాని మోదీ పదేపదే ప్రశంసించారో ఇప్పుడదే వ్యక్తి ఇలాంటి ఓ కేసులో ఇరుక్కుని దేశం నుంచి పారిపోయారని ప్రియాంక గాంధీ విమర్శించారు. వందలాది మహిళల జీవితాలను నాశనం చేశాడని తెలుస్తోందని, అయినా మోదీ మౌనంగా ఉంటారా అంటూ ప్రశ్నించారు. దీనిపై కేంద్రహోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఇలాంటి వ్యక్తుల్ని బీజేపీ అసలు సహించదని తేల్చి చెప్పారు. ఇప్పటి వరకూ చర్యలు తీసుకోకుండా ఏం చేశారంటూ కాంగ్రెస్‌నే తప్పుబట్టారు. కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కావాలనే ఆలస్యం చేసి రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వల్లే నిందితుడు దేశం వదిలి పారిపోయారని ఫైర్ అయ్యారు

# ప్రపంచవ్యాప్తంగా ఆహారం సంక్షోభం

## ఓ సర్వేలో వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు

న్యూ డిల్లీ మే 3: ప్రపంచవ్యాప్తంగా ఆహారం సంక్షోభం గురించి ఇటీవల వచ్చిన ఓ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో 2023లో 59 దేశాల్లో దాదాపు 282 మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆకలిని ఎదుర్కొన్నారని సర్వే తెలిపింది. ఈ సంఖ్య 2022 కంటే 2.4 కోట్లు ఎక్కువ ఉండటం విశేషం. ఆహార సంక్షోభంపై గ్లోబల్ రిపోర్ట్ ప్రకారం ఆకలితో అలమటిస్తున్న వారిలో పిల్లలు, మహిళలు ఎక్కువగా ఉన్నారని వెల్లడించింది.32 దేశాలలో 36 మిలియన్లకు పైగా ఐదేళ్లలోపు పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక తెలిపింది. దీని కారణంగా గాజా స్ట్రిప్, సూడాన్‌లలో ఆహార భద్రత పరిస్థితి మరింత దిగజారిందని గుర్తు చేసింది. మొత్తంగా 2023లో పోషకాహార లోపం పరిస్థితి మరింత దిగజారిందని వెల్లడించింది. దీనికి రెండు కారణాలు ఉన్నాయని తెలుపగా వాటిలో మొదటిది దేశాల మధ్య యుద్ధం, రెండవది ప్రకృతి వైపరీత్యాల కారణంగా పెరిగిన స్థానభ్రంశమని చెప్పింది. ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్లో ఈ సమాచారాన్ని వెల్లడించింది. 2016లో ప్రపంచ నివేదిక ప్రారంభమైనప్పటి నుంచి ఆకలితో బాధపడుతున్న వారి సంఖ్య ఇదే అత్యధికమని ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ ప్రధాన ఆర్థికవేత్త మాక్సిమో టొరెరో అన్నారు. ఈ నివేదిక ప్రకారం దక్షిణ సూడాన్, బుర్కినా ఫాసో, సోమాలియా,



మాలీలలో వేలాది మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారని రిపోర్ట్ తెలిపింది. గాజాలో 11 లక్షల మంది, దక్షిణ సూడాన్‌లో 79 వేల మంది జూలై నాటికి 5వ దశకు చేరుకోవచ్చని అంచనా వేసింది.దీంతో కరువును ఎదుర్కోవాల్సిన దశ కూడా మొదలవుతుందని చెప్పింది. అలాగే 2016లో నమోదైన సంఖ్యతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగిందని తెలిపింది. తీవ్రమైన కరువును ఎదుర్కొంటున్న వారిలో 80 శాతం మంది అంటే 5,77,000 మంది ఒక్క గాజాలోనే ఉన్నారని ఆర్థికవేత్త చెప్పారు. ఇక్కడ ఆకలి అత్యంత దారుణంగా ఉందన్నారు.

ప్రపంచంలో తీవ్రమైన ఆకలితో బాధపడుతున్న మొదటి 10 దేశాలు

(సంఖ్య దేశం ఆకలితో బాధపడుతున్న వ్యక్తులు (మిలియన్లలో)

1. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో 25.8, నైజీరియా 24.8, సుడాన్ 20.2, ఆఫ్ఘనిస్తాన్ 19, ఇథియోపియా 19.7, యెమెన్ 18.0,సిరియా 12.8 బంగ్లాదేశ్ 11.9, పాకిస్తాన్ 11.8, మయన్మార్ 10.6.

# భగ్గుమంటున్న తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్,మే 3 : ఉక్కపోత, వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలతో ఏప్రిల్ నెల ప్రజల్ని అల్లాడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒఖ యా ఏప్రిల్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో గత పదేళ్ల.. పాత రికార్డులు చెరిగిపోయాయి.మంగళవారం కర్నూలు జిల్లా జి.సింగవరంలో 46.4లీఅ, నంద్యాల జిల్లా గోస్పాడులో 46.3లీఅ, వైయస్సార్ జిల్లా బలపనూరులో 45.9లీఅ, విజయనగరం జిల్లా రాజాంలో 45.3లీఅ, అనకాపల్లి జిల్లా రావికమతంలో 44.8లీఅ, అనంతపురం జిల్లా బోప్పేపల్లెలో 44.7లీఅ, అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం, ప్రకాశం దొనకొండ 44.6లీఅ, మన్యం జిల్లా సాలూరు, నెల్లూరు జిల్లా వేపినాపి అక్కమాంబాపురంలో 44.4లీఅ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.15 జిల్లాల్లో 44లీఅ కు పైగా ఉష్ణోగ్రతలు నమోదైంది. రాష్ట్రంలో 67 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 83 మండలాల్లో వడగాల్పులు వీచాయి. ఐఎండి ఎఓఆ సూచనల ప్రకారం గురువారం 34 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 216 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అలాగే ఎల్లుండి 30 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 149 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ూఆఓం మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఏప్రిల్ నెల ఉష్ణోగ్రతల్లో ఇవే అత్యధికమని వాతావరణ శాఖ తెలిపింది. గత పదేళ్లలో కూడా అత్యధిక ఉష్ణోగ్రతలు ఇవే. తెలంగాణలో మరో 14 మండలాల్లో 45.5 డిగ్రీల నుంచి 45.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండ జిల్లా మాడుగుల పల్ల, దామరచెర్ల, త్రిపురారం మండలాల్లో వడగాల్పులు వీచాయి. రాష్ట్రంలో బుధ, గురువారాల్లో ఎండ తీవ్రత కొనసాగింది.

– మే 03 శుక్రవారం

పల్నాడు, ప్రకాశం, ూఖూఖీ నెల్లూరు, నంద్యాల, వైయస్సార్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45లీఅ–47లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 42లీఅ–45లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40లీఅ–42లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

– మే 04 శనివారం

విజయనగరం, పార్వతీపురం మన్యం, పల్నాడు, వైయస్సార్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45లీఅ–47లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, ూఖూఖీ నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చితత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 42లీఅ–45లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40లీఅ–42లీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందిరం శ్రీకాకుళంలో 6 , విజయనగరంలో 16, పార్వతీపురంమన్యం 12 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉంది. శ్రీకాకుళం 15 , విజయనగరం 9, పార్వతీపురంమన్యం 2, అల్లూరిసీతారామరాజు 10, విశాఖపట్నం 1, అనకాపల్లి 15, కాకినాడ 12, కోనసీమ 3, తూర్పుగోదావరి 15, ఏలూరు 8, కృష్ణా 8, ఎన్టీఆర్ 6, గుంటూరు 15, పల్నాడు 21, బాపట్ల 6, ప్రకాశం 22, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు 18, శ్రీసత్యసాయి 2, తిరుపతి 12, అనంతపురం 4, అన్నమయ్య 3, చిత్తూరు 1, వైయస్సార్ 8 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది.

## శంషాబాద్ లో మళ్లీ చిరుత

హైదరాబాద్, మే 3: శంషాబాద్ ఎయిర్ పోర్టులో చిరుత పెద్ద సమస్యగా తయారయింది. ఐదు రోజులుగా అక్కడే తిరుగుతోంది కానీ పట్టుకుందామంటే చిక్కడం లేదు. ఈరోజు రన్‌వే సమీపంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాలకు మళ్ళింది చిక్కింది చిరుత. 6 రోజుల క్రితం కూడా ఎయిర్‌పోర్ట్ రన్‌వేపైనే కనిపించింది. అప్పటి నుంచి దాన్ని పట్టుకుందామని ఎయిర్ పోటర్ సిబ్బంది ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆపరేషన్ చిరుత పేరుతో ప్రత్యేక బృందాలు కూడా వచ్చాయి. అయినా కూడా 6 రోజుల నుంచి చిక్కకుండా అధికారులకు ముప్పు తిప్పలు పెడుతోంది. చిరుతను బంధించేందుకు రోజురోజుకూ అటవీశాఖాధికారులు బోన్ల సంఖ్యను పెంచుకుంటే వెళుతున్నారు. ఆరు రోజులుగా చిరుత ఎయిర్ పోర్ట్ సిబ్బంది కి , ప్రత్యేక బృందాలకు చిక్కడమే లేదు. ఇప్పటికే 5 బోన్లు, 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ అది మాత్రం తప్పించుకుంటోంది. అన్ని ట్రాప్ కెమెరాల్లో చిరుత ఉన్నట్టు కనిపిస్తోంది. దానికి తోడు చిరుతను పట్టుకోవడానికి బోనులో మేకను ఎరగా కూడా వేశారు. అయితే అది మాత్రం చాలా తెలివిగా బోను వరకు వస్తోంది కానీ అందులోకి దూరడం లేదు. మేకను చూసి కూడా లోపలికి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఒకే ప్రాంతంలో తిరుగుతోంది కానీ ట్రాప్‌కు మాత్రం దొరకడం లేదు.ఎయిర్‌పోర్టు పక్కన చెట్ల మధ్యలో చిరుత దాక్కుని ఉందని అటవీశాఖ ప్రత్యేక బృందాలు చెబుతున్నాయి. చిరుతను బంధించేందుకు 5 బృందాలుగా అధికారులు గాలిస్తున్నారు. ట్రాప్ కెమెరా విజువల్స్ ఆధారంగా పులి సంచరిస్తున్న 2 ప్లేసులు గుర్తించారు.ఎక్కడి నుంచి ఎక్కడి వరకు వెళ్తుందో నిఘా వేశారు. దాని బట్టి ఇవాళ కచ్చితంగా చిరుతను పట్టుకుంటామంటు న్నారు ఫారెస్ట్ అధికారులు.

## బీఆర్ఎస్,బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదు

పెద్దపల్లి: పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బిజేపి కార్మికులకు ఏం చేయకుండా ఓటు అడిగే నైతికహక్కు లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్ధపల్లి జిల్లా రామగిరి మండలం ఆర్జీ3 ఏరియా పరిధిలోని ఒసిపి 2 బొగ్గు ఉపరితలగని గేట్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలసి పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నిజం చేస్తామని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కార్మికుల ఇన్కమ్ టాక్స్ స్లాబ్ సవరిస్తామని హామీ ఇచ్చారు.సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువకుడు పారిశ్రామికవేత్త అయిన వంశీకృష్ణ మన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని వంశీకృష్ణకు మద్దతు తెలిపాలని మంత్రి శ్రీధర్ బాబు కార్మికులను కోరాడు.

## అంజన్నకు ఆస్తిని రాసేసిన తండ్రి

మెదక్, మే 3: టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందుతూ, రోజురోజుకూ ఓ మెట్టు ఎదుగుతున్నప్పటికీ.. మరోవైపు మానవ సంబంధాలు అంతకు మించి ప్రభావితం అవుతున్నాయి. బంధువులు, స్నేహితులను కాదు కదా, రక్త సంబంధం ఉన్న వారిని సైతం కొందరు పట్టించుకోవడం లేదు. పిల్లల కోసం తన జీవితం మొత్తం ధారపోస్తే, వాళ్లు మాత్రం తల్లిదండ్రుల్ని సరిగ్గా చూసుకోవట్లేదు. దీంతో మనస్తాపం చెందిన ఓ తండ్రి యావదాస్తిని తన కుమారులకు చెందకుండా దేవుడికి సమర్పించారు. తెలంగాణలో జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.బాలయ్య అనే వ్యక్తి స్వస్థలం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం అలీపూర్. అసలే వయసు మీద పడటంతో కొడుకులు తనను ప్రేమగా చూసుకుంటున్నారని, పట్టెడన్నం పెడతారని భావించారు. కానీ అలా జరగటం లేదు. ఎంతో ప్రయోజకులై తనను బాగా చూసుకుంటారని భావించిన తండ్రి బాలయ్యకు నిరాశే ఎదురైంది. తండ్రికి సరిగ్గా అన్నం పెట్టడానికి, బాగోగులు చూసుకోవడానికి నువ్వంటే నువ్వు అని కొడుకులు అంటున్నారు. ఆస్తిలో వాటాకు మాత్రం రెడీగా ఉంటున్నారు. తన కొడుకులు అన్నం పెట్టట్లేదని, సరిగా చూసుకోవట్లేదని మనస్థాపానికి బాలయ్య గురయ్యారు.దాంతో జీవితాంతం తాను కష్టపడి కొడుకుల కోసం సంపాదించిన తన యావదాస్తిని కొండగట్టు అంజన్నకు కానుకగా సమర్పించారు. మొదట తన నిర్ణయం ప్రకారం.. కొండగట్టు అంజన్న సన్నిధికి చేరుకున్నారు బాలయ్య. తన వెంట తీసుకొచ్చిన ఆస్తికి సంబంధించిన పత్రాలను కొండగట్టుదేవస్థానంలోని హుండీలో వేయా నికి సిద్ధమయ్యారు. ఆలయం హుండీలో వేస్తే ఆ ఆస్తి పత్రాలు వేస్తే అంజన్నకి చెల్లదని చివరి నిమిషంలో పూజారులు చెప్పారు. దాంతో, తన ఆస్తిని కొండగట్టు అంజన్న పేరుతో పట్టా చేస్తానని బాలయ్య తెలిపారు. తన ఆస్తి మొత్తాన్ని కొండగట్టు అంజన్నకు అందాలంటే పట్టా చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన కోరారు

## రాబోయే మూడు రోజులలో తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు

హైదరాబాద్ మే 3;తెలుగు రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుండి దక్షిణ తమిళనాడు వరకు తెలంగాణ, రాయలసీమ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. రాబోయే మూడు రోజులలో అనుకూల వాతావరణ పరిస్థితులను తీసుకు రావచ్చని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. తాజా వాతావరణ సూచన ప్రకారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.గురు, శుక్ర, శనివారాల్లో ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాంలో కొన్ని ప్రాంతాలలో ఉరుములు గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని సమాచారం. పొడి వాతావరణం అంచనా, గురు, శుక్రవారాల్లో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఏకాంత ప్రదేశాలలో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది, ఆ తర్వాత శనివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

# రాముడి చుట్టూ కరీంనగర్ రాజకీయం

కరీంనగర్, మే 3: కరీంనగర్‌లోనూ రాముడే అన్ని పార్టీలకు ప్రచారాస్త్రంగా మారారు. రామమందిర ప్రారంభోత్సవ వేడుకలను బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. పార్టీకి ఉమ్మడి జిల్లాలో ఉన్న సంస్థాగత బలం ఆసరా చేసుకుని బాలరాముడి ప్రతిష్టాపన సందర్భంగా జరిగిన ప్రతీ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకుకెళ్లడంతో సఫలీకృతం అయ్యారు. అక్షింతల ఊరేంగింపు, ప్రతీ ఇంటికి పంపిణీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో జరిగేలా చూశారు.కరీంనగర్ రాజకీయంగా అత్యంత కీలకమైన పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒకటి. విభిన్నమైన తీర్పుతో రాష్ట్ర దృష్టిని ఆకర్షించేలా చేస్తారని కరీంనగర్ ఓటర్లకు పేరు ఉంది. ప్రస్తుత ఎన్నికల్లోనూ అక్కడి రాజకీయాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయోధ్యలో బాలరాముని విగ్రహ్ ప్రతిష్టాపన తర్వాత బీజేపీ నేతలు రామనామాన్ని ఆయుధంగా చేసుకుని ఎన్నికల ప్రచారాన్ని హీటెక్కిస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవ సందర్భంగా ఇంటింటికి అక్షింతల పంపిణీతో మెజారిటీ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు కమలనాథులు. ఆ వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో జైశ్రీరాం అంశాన్నే ప్రముఖంగా తమ ప్రచారంలో వాడుకుంటున్నారు బీజేపీ నేతలు.కొన్ని దశాబ్దాలుగా జైశ్రీరాం నినాదం భారతీయ జనతా పార్టీ పేటెంటా..? అన్నట్టుగా ప్రచారం చేశారు కమలం నేతలు. ప్రతీ సందర్భంలోనూ రాముని ప్రస్తావనే చేస్తూ ఓన్ చేసుకున్నారు. రాముని పేరు వాడుకోవడం వల్ల బీజేపీకి వస్తున్న మైలేజీతో ఆలోచనలో పడ్డ ప్రత్యర్థులు, తొలుత ఎదురుదాడికి దిగారు. అభివృద్ధిని వదిలేసి, మోదీ పదేళ్ల పాలనలో ఏం చేయలేదనే, రాముడి పేరుతో ఎన్నికలకు వెళ్లారని విమర్శలకు దిగుతున్నారు విపక్షాల అభ్యర్థులు. ఇదేం వర్క్ ఔట్ కావడం లేదని ఫీల్డ్ పొజిషన్ చూసి విమర్శలు మొదటికే మోసం తెచ్చేలా ఉన్నాయని రూట్ మార్చారు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు. తాము కూడా జైశ్రీరాం అని నినదించడం స్టార్ట్ చేయడంతో ఎన్నికల రాజకీయంలో రాముడు సెంటరాఫ్ అట్రాక్షన్‌గా మారినట్టయింది.ఇది గమనించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం పట్ల ఆక్షేపణ ప్రారంభించారు. అక్షింతలు కావు రేషన్ బియ్యం అని ఏకంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించినట్టు బీజేపీ జనంలోకి తీసుకెళ్లింది. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ వారికి అక్షింతల పట్ల గౌరవం లేదని కౌంటర్ అటాక్ చేసింది బీజేపీ. ఇలా విమర్శలు ప్రతి విమర్శలు.. చివరికి మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాముడిని రాజకీయాల్లోకి తెచ్చింది. తాము రామునికి, అక్షింతలకు వ్యతిరేకం కాదని ప్రకటించాల్సి వచ్చింది. అక్షింతల పట్ల తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని నిరూపిస్తే ఆత్మాహుతికి కూడా సిద్ధమని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆతర్వాత వచ్చిన శ్రీరామనవమి వేడుకల్లోనూ బీజేపీతో పోటీ పడి కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. రాముడు మాకూ దేవుడే.. మేమూ భక్తులమే.. మేమూ అయోధ్యకు వెళ్తామని పొన్నం పదే పదే చెప్పాల్సి వచ్చింది..!కాంగ్రెస్ నేతలను అటాక్ చేయడంతోనే ఆగకుండా, పనిలో పనిగా బీఆర్ఎస్ నేతలను కూడా మెల్లగా ట్రాప్ చేసింది బీజేపీ. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు నాస్తికులు, అందుకే రామ మందిర ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొనలేదని ప్రచారంలో విరుచుకుపడటం స్టార్ట్ చేశారు. నాస్తికులయిన వారికి మెజారిటీ ప్రజల మనోభావాలు పట్టవని తీవ్ర స్థాయిలో విమర్శలు ప్రారంభించారు బండి సంజయ్. దీంతో డైలామాలో పడ్డ గులాబీ పార్టీ నేతలు సైతం తాము రాముడికి వ్యతిరేకం కాదని, రాముడు పేరుతో జరుగుతున్న రాజకీయాలకే వ్యతిరేకం అని ఢిఫెన్స్ చేసుకోవడం ప్రారంభించారు. దేవుడూ, భక్తి అని చెప్పుకునే బండి సంజయ్ కరీంనగర్‌లోని వేములవాడ రాజన్న గుడికి, కొండగట్టు అంజన్న దేవాలయానికి ధర్మపురి నర్సింహస్వామికి, ఇల్లందకుంట రాములోరి గుడి అభివృద్ధికి ఏంచేశారని ఎదురు దాడికి దిగారు బీఆర్ఎస్ నేతలు.ఇటీవల కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్ అయితే రాముడు బీజేపీ ఎమ్మెల్యేనా..? ఎంపీనా..? రాముడు అందరికి దేవుడూ తామూ జై శ్రీరాం అంటామని ప్రకటించారు. అందరం జై శ్రీరాం అంటాం, బీజేపీని ఓడిస్తాం.. అని గట్టిగానే కౌంటర్ ఎటాక్‌కు దిగారు. రాముడికి ఓటు ఉంటే బండి సంజయ్‌ని ఓడిస్తాడని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందరూ ఇంటింటికి వెళ్లండి.. జై శ్రీరాం అనండి కారు గుర్తుకు ఓటేయాలని అడగండని అంటూ గులాబీ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు కేటీ రామారావు. కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా బండి సంజయ్ కుమార్ వేములవాడ రాజన్నకు, కొండగట్టు అంజన్నకు ఇస్తానన్న నిధులు ఏవీ అంటూ కేసీఆర్ హామీలను పేర్కొం టూ గులాబీ నేతలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండా.. అక్షింతలు కలపాలి, పులిహోర వండాలి జైశ్రీరాం అనాలి.. ఇవే కడుపు నింపుతాయా అన్న కేసీఆర్ వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, వారిది మోసపూరిత భక్తి అంటూ ఘాటుగానే విమర్శిం చారు. ఓవరాల్‌గా చూస్తే కరీంనగర్ పాలిటిక్స్ అంతా రామునిచుట్టూ తిరిగేలా చేసింది. అన్ని పార్టీలు జైశ్రీరాం అనాల్సిన అనివార్యతను సృష్టించడంలో బీజేపీ సక్సెస్ అయినట్లు కనిపిస్తోంది. మొత్తానికి రాముడు.. జై శ్రీరాం నినాదంతోనే అంచెలంచెలుగా ఎదిగింది బీజేపీ కానీ, ఇప్పుడు ఆ రామనామం అందరు నేతల నోటి నుంచి అనివార్యంగా పలకాల్సిన పరిస్థితి ఏర్పడింది..కరీంనగర్‌లో జైశ్రీరామ్ నినాదానికి తామే కారణమంటున్నారు బీజేపీ నేతలు. టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల నోట నుంచి జైశ్రీరామ్ వచ్చిందంటే బిజెపి వల్లే అంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఇలా కరీంనగర్ రాజకీయాల మాత్రం జైశ్రీరామ్ నినాదం చుట్టే తిరుగుతున్నాయి. ఎన్నిసార్లు రామజపం చేస్తున్న ఈ మూడు పార్టీల్లో ఓటరు దేవుడు ఎవరికి జై కొడతాడో వేచి చూడాలి

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోసం ....క్యూ కడుతున్నారు

వరంగల్, మే 3: ఓ వైపు పార్లమెంట్ ఎన్నికల హడావుడి నడుస్తుండగానే.. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రిలీజ్ కావడంతో పార్టీలు అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు చేస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇప్పటికే కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పేరును ఖరారు చేయగా.. సిట్టింగ్ స్థానం కోసం బీఆర్ఎస్ లో టికెట్‌కు పోటీ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగుల రాకేశ్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ హామీ ఇచ్చి ఆయనను బీజేపీ నుంచి గులాబీ పార్టీలో చేర్చుకోగా.. ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అయిన తరువాత పలువురు ఉద్యమ కారుల పేర్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందోననే చర్చ జరుగుతోంది.అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బీజేపీ రాష్ట్ర అధికారిగా పని చేసిన ఏనుగుల రాకేశ్ రెడ్డి.. తనకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే టికెట్ కేటాయించక పోవడంతో ఆయన ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. విద్యావంతుడు, వాక్చాతుర్యం కలిగిన నాయకుడు కావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కీలక నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో రాకేశ్ రెడ్డి గులాబీ పార్టీ వైపు అడుగులు వేశారు. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ హామీ ఇచ్చి.. రాకేశ్ రెడ్డిని పార్టీలో చేర్చుకున్నారు.ఇదిలాఉంటే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ఎన్నికల కమిషన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్ చేయగా గతంలో కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాకేశ్ రెడ్డి తనకే టికెట్ దక్కుతుందనే ఆశలో ఉన్నారు.వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల స్థానంపై రాకేశ్ రెడ్డి ఆశలు పెట్టుకోగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్యూ కడుతున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ సర్కారులో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా పని చేసిన కె.వాసుదేవారెడ్డి ఎమ్మెల్సీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటి నుంచే గ్రాడ్యుయేట్లకు దగ్గరయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సపోర్టుతో ఆయన గులాబీ పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. మరోవైపు మాస్టర్ జీ విద్యాసంస్థల అధినేత, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పేరు కూడా తెరమీదకు వచ్చింది.మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అనుచరుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పేరున్న సుందర్ రాజ్ యాదవ్ ఈసారి గ్రాడ్యుయేట్ టికెట్ ఆశిస్తున్నారు. ఆయన విద్యాసంస్థలకు చెందిన గ్రాడ్యుయేట్లు, అధ్యాపకుల యూనియన్లు ఆయనకు మద్దతు ఇస్తారనే ఉద్దేశంతో ఆయన పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.ఉద్యమకారుడిగా సుందర్‌రాజు మూడు ఉమ్మడి జిల్లాల్లోని వివిధ కాలేజీలు, విద్యాసంస్థల యజమాన్యాలతో సత్సంబధాలు కూడా కలిసి వస్తాయని భావిస్తున్నారు. ఈ ఇద్దరితో పాటు ముఖ్యంగా సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఉద్యమకారుడిగా, సీనియర్ జర్నలిస్టుగా వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల్లో మంచి పట్టుండటంతో ఆయన బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు పల్లె రవికుమార్కు హామీ ఇచ్చినట్లు తెలిసింది.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గట్టిపోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న.. ఈసారి అధికార కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండటంతో సత్తా ఉన్న నాయకుడినే బరిలో దింపాలని గులాబీ పార్టీ ఆలోచన చేస్తోంది.

ఈ నేపథ్యంలో మూడు జిల్లాల్లో మల్లన్నను ఢీకొట్టే నాయకుడెవరనే చర్చ జరుగుతుండగా.. ఇప్పటికే గులాబీ పార్టీ కసరత్తు మొదలుపెట్టింది.పార్టీ ముఖ్యనేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, వినయ్ భాస్కర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థిని ప్రకటించే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎంపీ ఎన్నికల కోసం ఎదురీదుతున్న బీఆర్ఎస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపైనా గట్టిగానే గురి పెట్టింది. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని, పార్టీ నేతలు చెబుతుండగా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఎవరివైపు మొగ్గుచూపుతారోనని ఆ పార్టీ నేతల్లో టెన్షన్ నెలకొంది.

# వంద శాతం ఓటు వేద్దాం - దేశాన్ని గెలిపిద్దాం

**-ఏబీవీపీ**

ఎమ్మిగనూరు: పట్టణం లో స్థానిక కళాశాలల లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ ఆధ్వర్యంలో నేషన్ ఫస్ట్ - ఓటింగ్ మస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మారుతి యువత ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ప్రజాస్వామ్యాన్నిబలోపేతం చేసే అవకాశం మరొక సారి మన ముందుకొచ్చింది. మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలు కూడా మే 13 న జరుగబోతున్నాయి. ఈ సార్వత్రిక ఎన్నికలలో 98 కోట్లకు పైగా దేశ ప్రజలు తమ చేతిలోని ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోనున్నారు. ఇందులో సగానికి పైగా యువ ఓటర్లు ఉన్నారు. రెండు కోట్లకు పైగా నూతన ఓటర్లు మొట్టమొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. దేశ భవిష్యత్తుకు బాటలు వేసేది మన ఓటే .ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలు తమ భవితను దేశ భవిష్యత్తును తాము నిర్ణయించుకునే అధికారం మరియు అవకాశం ఓటు కలుగజేస్తోంది. మన భవిష్యత్తు ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మన శాసనసభ, పార్లమెంటుకు ప్రజలచే, ప్రజల కొరకు, ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం ప్రజాస్వామ్య దేశంలో మన విధి. రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును పొందడం మన అదృష్టం. మన ఓటు ఒక వ్యక్తిని, పార్టీని ఓడించవచ్చు లేదా విజయతీరాలకు చేర్చవచ్చు.

**మన ఓటు కారణంగానే దేశం మారుతున్నది.**

గత రెండు లోక్ సభ పర్యాయాలు 'ఓటర్' లు చూపించిన చైతన్యం, విజ్ఞత కారణంగా గత దశాబ్ద కాలంగా దేశంలో సుస్థిరమైన జాతీయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. పదేళ్ళ క్రితం నిత్యకృత్యమైన స్కాములు నేడు కానరావడం లేదు. నాడు దేశం నలుమూలలలో నిత్యం పేలే బాంబుల మోతలతో సామాన్య ప్రజల మరణాలు, ఆహాకారాలు ఆగిపోయాయి. వాటికి కారణమైన ఉగ్రవాదుల ఆటలు అరికట్టబడ్డాయి. అరాచకవాదుల పునాదులు బుల్డోజరుతో కూల్చివేయబడ్డాయి. ప్రపంచ పటంలో భారతదేశ కీర్తిప్రతిష్ఠలు పతాకశీర్షికకు చేరాయి. ఏ దేశ విదేశాంగ విధానమైనా భారత్ సెంట్రిక్ గా జరిగే కాలం రానే వచ్చింది. ఉద్యోగ ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన మన బిడ్డలు మేం భారతీయులమని సగర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాం. మన విద్యార్థులను భద్రంగా తీసుకురావడం కోసమే రెండు దేశాలు యుద్ధానికి తాత్కాలిక విరామమివ్వడం ప్రపంచాన్ని ఆశ్చర్యచకితుల్ని చేసింది. మూడవ ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదిగేందుకు అడుగుల్ని వేస్తూనే, పేదరిక నిర్మూలన, రైతుల్ని బలోపేతం చేయడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి.

అనేక సంవత్సరాలుగా దేశంలో నెలకొని ఉన్న అస్థిరత దీర్ఘకాలిక సమస్యలైన ఆర్టికల్ 370, అయోధ్యలో భవ్యమైన శ్రీ రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళలు కు చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్లు, సిఏఏ అమలు, నూతన జాతీయ విద్యావిధానం తీసుకురావడం సమస్యలను దీటుగా ఎదుర్కోవడం, ప్రజలకు ఉచిత వ్యాక్సిన్ అందించడం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహంతో సాధిస్తున్నటువంటి అద్భుతమైన విజయాలు, స్వావలంబన వైపు అడుగులు, యువతకు ఉపాధి మార్గాలు చూపెట్టడం, గానితిశ్రీశ్రీ ఎనిటతిజీ అద్భుత ప్రగతి సాధిస్తున్న రైల్వే, రోడ్డు, రవాణా రంగాలు, క్రీడల ప్రోత్సాహంతో అద్భుత విజయాలు సాధిస్తున్నటువంటి క్రీడాకారులు, ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే ఇలా ఎన్నో విజయాలు సాధిస్తూ, సమస్యల పరిష్కారం అవుతున్నాయి అంటే దీనికి కారణం విజ్ఞులైన ఓటరు ఇచ్చిన సుస్థిర ప్రభుత్వం కారణంగానే.

**ప్రలోభాలకు లొంగిపోకూడదు .**

ప్రజాస్వామ్యంలో ఎంతో పవిత్రమైన విలువగల'' ఓటు 'ను అమ్ముకోవడం అంటే మన పతనాన్ని మనం కోరుకోవడమే. పావలాకో-పరకకో, మద్యం ప్యాకెట్ కో - కానుకలకో ఆశపడి ఓటు వేసే ఆ రోజు ప్రలోభాలకు లొంగిపోతే, 1825 రోజుల విలువైన కాలాన్ని అభివృద్ధిని నాశనం చేసుకున్న వాళ్ళమవుతాం. అంతేకాదు మనం ప్రశ్నించే అర్హత కూడా కోల్పోతాం. మన కుటుంబ, దేశ భవిష్యత్తును అవినీతిపరుల చేతుల్లోకి పెట్టి మనం అంధకారంలోకి నెట్టబడుతాం, మంచి పాలకులను ఎన్నుకుంటే మన అభివృద్ధిని, మన భవిష్యత్ తరాలకు మంచి పునాది వేసే అవకాశం లభిస్తుంది.

**ఔెూం కు ఓటు వేయద్దు**

.విద్యాధిక ప్రగతి వాదులు గా చెప్పుకునే కొందరు చేస్తున్న మరో తప్పిదం ఔెూంకు ఓటు వేయడం. ఇదేదో గొప్ప విషయమన్నట్లు కొన్ని శక్తులు ప్రచారం చేయడం కారణంగా చాలామంది ఔెూం కి ఓటు వేయడాన్ని గొప్పగా భావిస్తున్నారు. నిజానికి ఔెూం మీట నొక్కడమంటే, మన ఓటును వృథం చేసుకోవడమే. ఔెూం కి ఓటు వెయ్యడం వల్ల అనర్హుల గెలుపును అడ్డుకోగలమా ? లేదు కదా ? అలాంటప్పుడు ఉన్నవారిలోనే మెరుగైన వారికి ఎందుకు ఓటెయ్యకూడదు ? నిరుపయోగమైన ఔెూం ని వదిలేద్దాం. ఉన్నవారిలో మెరుగైన వారికి ఓటు వెయ్యడం ద్వారా మన ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించడంలో క్రియాశీల పాత్ర పోషిద్దాం.

**100% ఓటింగ్ లక్ష్యం కావాలి**

**- ఓటరు ను చైతన్యం చేయాలి**

దేశంలో రావాల్సిన మార్పుల నుంచి అభివృద్ధిని గురించి గంటల కొద్దీ ఉపన్యాసాలు చెప్పే మనలోని కొందరు ఓటు వేయాల్సిన రోజు సెలవు దినంగా భావించి ఇతర పనులలో మునిగిపోతున్నారా? నిజానికి గ్రామీణులు, పెద్దగా చదువుకోని వారికంటే విద్యాధికులే ఓటింగ్ కి దూరంగా ఉంటున్నారు. కేవలం 65 శాతం మంది మాత్రమే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తున్నారు . ఇది దేశానికి ప్రమాదకరంఓటువిలువ గురించి ప్రజలను చైతన్య వంతులను చేద్దాం. అందరం ఓటేద్దాం. 100% ఓటింగ్ ను నమోదు చేయిద్దాం.

**దేశాన్ని అస్థిరపరిచే కుట్రలను మన ఓటుతో తుదముట్టించాలి.**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు మే 2 గురువారం

గత దశాబ్ద కాలంలో దేశం సాధిస్తున్న విజయాలను, ప్రపంచంలో భారతదేశం అభివృద్ధిని చూసి ఓర్వలేని విదేశీ శక్తులు ప్రాంతం పేరుతోనో, కులం పేరుతోనో, మతం పేరుతోనో, భాష పేరుతోనో, భావజాలం పేరుతోనో మనమధ్య కుంపటి రాజేయడానికి విదేశీ భావజాల గుంటనక్కలు కాచుకుకూర్చున్నారు. దేశంలోని జాతివ్యతిరేకశక్తులు, స్వార్థ హింస రాజకీయ నాయకు లు తుక్డే గ్యాంగ్ లతో కలిసి దేశాన్ని అస్థిర పరిచే కుట్రను నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నారు. విదేశీ విద్రోహులు దన్నుతో, ఆర్థిక సహకారంతో టూల్ కిట్ గ్యాంగ్ లు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. వీటన్నింటినీ తిప్పికొట్టాల్సిన సమయం రానేవచ్చింది. కుట్రల్ని పాతరేసి అభివృద్ధిని నిరంతరాయంగా కొనసాగించాలంటే దేశ కీర్తిప్రతిష్ఠల ను మరింత ఇనుమడింప చేయాలంటే మే 13న మనమంతా (100%) ఓటింగ్ కోసం కదలాలి. దేశాన్నే గెలిపించాలి. విద్యార్థులు, యువత, మహిళలు నడుంభిగిస్తేనే దేశకీర్తి పతాక ప్రపంచ యవనిక పై రెపరెపలాడుతుంది. భారత్ విశ్వ గురువుగా నిలుస్తుంది. దేశపౌరులుగా మనతో పాటు మనతల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, బంధుమిత్రులందరిని ఆలోచింపజేద్దాం. ప్రలోభాలకు లొంగకుండా దేశ అభివృద్ధికి, భవిష్యత్తుకు ఓటేద్దాం, ఓటేపిద్దాం. ప్రజాస్వామ్యాన్ని పండుగలా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## మా మద్దతు టిడిపి అభ్యర్థి జయనాగేశ్వర రెడ్డి కే

ఎమ్మిగనూరు మే 3 : రానున్న ఎన్నికల్లో తమ మద్దతు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ జయనాగేశ్వర రెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మైనారిటీ కాలని మహిళలు ఈరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి వి జయనాగేశ్వర రెడ్డి గారిని ఆయన స్వగృహంలో కలిసి తమ మద్దతు తెలిపారు. తమ మైనారిటీల గురించి ఎవరూ ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన కూడా ముస్లింలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉంటామని ముక్తకంఠంతో తెలుపడం జరిగినది.

# థ్రిల్లర్‌లో మనమే విన్నర్

- రాజస్థాన్‌పై హైదరాబాద్ గెలుపు
- రాణించిన నితీశ్, ట్రావిశ్ హెడ్
- హైదరాబాద్ 201/3, రాజస్థాన్ 200/7



ఉప్పల్ థ్రిల్లర్‌లో సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ సాధించింది. ఆఖరు బంతికి 2 పరుగులు అవసరమైన దశలో రాయల్స్ విజయంపై దీమాగా కనిపించినా.. భువనేశ్వర్ కుమార్ (3/41) అద్భుత బంతితో పావెల్ (27)ను బోల్తా కొట్టించాడు. 202 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 7 వికెట్ల నష్టానికి 200 పరుగులే చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్), ట్రావిశ్ హెడ్ (58) అర్థ సెంచరీలతో తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ 201 పరుగులు చేసింది.

నవతెలంగాణ-హైదరాబాద్

వరుస పరాజయాల నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ పుంజుకుంది. ఆఖరు బంతి వరకు ఉత్కంఠకు దారితీసిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఒక్క పరుగు తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఛేదనలో రియాన్ పరాగ్ (77, 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులు), యశస్వి జైస్వాల్ (67, 40 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలతో మెరిసినా.. సన్‌రైజర్స్ బౌలర్ల మెరుపులతో రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 200 పరుగులకే పరిమితమైంది. సన్‌రైజర్స్ బౌలర్లలో భువనేశ్వర్ (3/41), నటరాజన్ (2/35), కమిన్స్ (2/34) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్, 42 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సులు), ట్రావిశ్ హెడ్ (58, 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీలు సహా హెన్రిచ్ క్లాసెన్ (42 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించటంతో 20 ఓవర్లలో 3 వికెట్లకు 201 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఐపీఎల్ 17లో ఆరో విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్లో రెండో పరాజయం చవిచూసింది.

నితీశ్ కుమార్ అదుర్స్: టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (12, 10 బంతుల్లో 1 సిక్స్) నిరాశపరిచినా.. విధ్వంసక ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (58, 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీతో చెలరేగాడు. నం.3 బ్యాటర్ అన్మోల్‌ప్రీత్ సింగ్ (5, 5 బంతుల్లో 1 ఫోర్) పవర్‌ప్లేలో బ్యాటింగ్‌కు వచ్చినా ఆకట్టుకునే ప్రదర్శన చేయలేదు. రాజస్థాన్ రాయల్స్ పేసర్లు కట్టుదిట్టంగా బంతులేయటంతో పవర్‌ప్లేలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశించిన స్కోరు సాధించలేదు. ఆరు ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 37 పరుగులే చేసింది. మిడిల్ ఓవర్లలో ట్రావిశ్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్) కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. హెడ్, నితీశ్ మూడో వికెట్‌కు 57 బంతుల్లో 96 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 37 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన ట్రావిశ్ హెడ్.. హైదరాబాద్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి రాయల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 30 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. హెడ్ నిష్క్రమణ తర్వాత హెన్రిచ్ క్లాసెన్ (42 నాటౌట్) అదరగొట్టాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో డెత్ ఓవర్లలో విరుచుకుపడ్డాడు. నితీశ్ కుమార్ సైతం 8 సిక్సర్లు, మూడు ఫోర్లతో మెరుపు ప్రదర్శన చేశాడు. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ 201 పరుగులు చేసింది.

# చెపాక్‌లో చెన్నైకి చెక్

- సూపర్‌కింగ్స్‌పై పంజాబ్ గెలుపు
- చెన్నై 162/7, పంజాబ్ 163/3



చెన్నై: చెన్నై సూపర్‌కింగ్స్ కంచుకోట చెపాక్‌లో ఆ జట్టుకు వరుసగా రెండో మ్యాచ్‌లో షాక్. పంజాబ్ కింగ్స్ ఏడు వికెట్ల తేడాతో సూపర్‌కింగ్స్‌పై అలవోక విజయం సాధించింది. తొలుత బౌలర్లు విజృంభించగా.. స్వల్ప లక్ష్యాన్ని బ్యాటర్లు ఊదేశారు. 163 పరుగుల ఛేదనలో ఓపెనర్ జానీ బెయిర్‌స్టో (46, 30 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), శశాంక్ సింగ్ (25 నాటౌట్, 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), శామ్ కరణ్ (26 నాటౌట్, 20 బంతుల్లో 3 ఫోర్లు) కదం తొక్కగా 17.5 ఓవర్లలోనే పంజాబ్ కింగ్స్ లాంఛనం ముగించింది. అంతకుముందు, రుతురాజ్ గైక్వాడ్ (62, 48 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్‌ప్రీత్ బరార్ (2/17), రాహుల్ చాహర్ (2/16) రెండేసి వికెట్లతో మెరిశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సూపర్‌కింగ్స్‌కు ఓపెనర్లు మంచి ఆరంభమే అందించారు. పంజాబ్ బౌలర్లు క్రమశిక్షణతో బంతులేయగా రన్‌రేట్ సాధారణంగా ఉన్నప్పటికీ ఓపెనర్లు 64 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడిన రహానె నిష్క్రమణతో సూపర్‌కింగ్స్ పతనం మొదలైంది. శివం దూబె (0), రవీంద్ర జడేజా (2) స్వల్ప వ్యవధిలో అవుట్ కావటంతో సూపర్‌కింగ్స్ రన్‌రేట్ పడిపోయింది. సమీర్ రిజ్వీ (21) నెమ్మదిగా ఆడగా..మోయిన్ అలీ (15) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. చివర్లో ఎం.ఎస్ ధోని (14) ఓ ఫోర్, సిక్సర్‌తో సూపర్‌కింగ్స్‌కు మెరుగైన స్కోరు అందించాడు.

# పంత్‌కు పిలుపు

- దూబె, శాంసన్, చాహల్‌కు చోటు
- టీ20 ప్రపంచకప్‌కు
- భారత జట్టు ఎంపిక



ఐసీసీ టైటిల్ వేటలో దశాబ్ది నిరీక్షణకు తెరదించగల గెలుపు గుర్రాలు సిద్ధం. 2024 టీ20 ప్రపంచకప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనుండగా.. రిషబ్ పంత్, సంజు శాంసన్, శివం దూబె, చాహల్‌లు జట్టులో చోటు సాధించారు. ఈ మేరకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ మంగళవారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది.

నవతెలంగాణ-అహ్మదాబాద్

ఉత్కంఠ వీడింది. నిరీక్షణకు తెరపడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన భారత టీ20 ప్రపంచకప్ జట్టును మంగళవారం ప్రకటించారు. అహ్మదాబాద్‌లోని ఓ హొటల్‌లో సమావేశమైన సీనియర్ సెలక్షన్ కమిటీ, బోర్డు కార్యదర్శి జై షా వరల్డ్‌కప్ గెలుపు గుర్రాలను ఎంపిక చేశారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్‌ను ఫైనల్స్‌కు చేర్చిన రోహిత్ శర్మకే మరోసారి సారథ్య పగ్గాలు దక్కాయి. హార్దిక్ పాండ్య వైస్ కెప్టెన్సీ బాధ్యతలు చూసుకోనున్నాడు. తీవ్ర రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్న యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్.. సుమారు రెండేండ్ల తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. యువ ఆల్‌రౌండర్ శివం దూబె సహా సంజూ శాంసన్, మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ వరల్డ్‌కప్ జట్టులో నిలిచారు. వెస్టిండీస్, అమెరికా సంయుక్త ఆతిథ్యంలో ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ జూన్ 2 నుంచి ఆరంభం కానుండగా.. టీమ్ ఇండియా వేట జూన్ 5న ఆరంభం కానుంది. గ్రూప్ దశలో ఐర్లాండ్, పాకిస్థాన్, యుఎస్ఏ, కెనడాలతో భారత్ ఢకొట్టనుంది.

ఐపీఎల్ స్టార్స్‌కు దక్కని చోటు : ఐపీఎల్ 17వ సీజన్లో వీరోచితంగా ఆడుతున్న కుర్రాళ్ల ప్రదర్శనను సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. యుఎస్ఏ, కరీబియన్ దీవుల పిచ్‌ల స్వభావం, అక్కడ రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలను బేరీజు వేసుకుని 15 మంది ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేశారు. బ్యాటింగ్ లైనప్‌లో కెప్టెన్ రోహిత్ శర్మకు తోడుగా యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా రానున్నాడు. విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌లో రానున్నారు. రెండో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ ఎంపికయ్యాడు. పేస్ ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, శివం దూబె జట్టులో నిలువగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా నిలిచారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ఎంపికయ్యారు. జశ్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ స్పెషలిస్ట్ పేసర్లుగా జట్టులో నిలిచారు. రిజర్వ్ ఆటగాళ్లుగా నలుగురిని ఎంపిక చేశారు. ప్రత్యామ్నాయ ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్, లోయర్ ఆర్డర్‌లో రిజర్వ్ ప్లేయర్‌గా రింకూ సింగ్ నిలువగా.. ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్‌లు రిజర్వ్ పేస్ బౌలర్లుగా ఎంపికయ్యారు.

మే 2న మీడియా ముందుకు! : ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో పోటీపడే భారత జట్టుపై మాట్లాడేందుకు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ మీడియా ముందుకు రానున్నారు. మే 3న వాంఖడేలో ముంబయి ఇండియన్స్, కోల్‌కత నైట్‌రైడర్స్ మ్యాచ్ ఉండగా.. ముందు రోజు మే 2న ముంబయిలో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మీడియా సమావేశం ఉంటుందని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివం దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్. (రిజర్వ్ ప్లేయర్స్ : శుభ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్).

# 1075 మ్యాచ్‌ల ఐపీఎల్ చరిత్రలో తొలిసారి..

## మునుపెన్నడూ చూడని రికార్డు నమోదు

- ఒకే మ్యాచ్‌లో 50 ప్లస్ స్కోర్లు చేసిన ముగ్గురు 23 ఏళ్ల లోపు యువ ఆటగాళ్లు
- సన్‌రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ మ్యాచ్‌లో అర్థ సెంచరీలతో చెలరేగిన నితీశ్ రెడ్డి, జైస్వాల్, రియాన్ పరాగ్
- ఐపీఎల్ చరిత్రలో తొలిసారిగా అరుదైన రికార్డు




ఐపీఎల్-2024లో మునుపెన్నడూ చూడని విధంగా అధిక స్కోరింగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. బ్యాటర్లు చెలరేగుతున్న తీరుకు బౌలర్లు బెంబేలెత్తిపోతున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే అనేక రికార్డ్ బ్రేకింగ్ మ్యాచ్‌లు జరిగాయి. అద్భుతమైన థ్రిల్లింగ్ మ్యాచ్‌లు కూడా జరుగుతున్నాయి. పలు మ్యాచ్‌లు చివరి బంతి వరకు ఉత్కంఠ రేపాయి. గత రాత్రి (గురువారం) సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఇలాంటి మ్యాచే జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 201 పరుగులు చేయగా.. లక్ష్య ఛేదనలో రాజస్థాన్ ఒక్క పరుగు వెనుకబడి ఓటమిని చవిచూసింది. ఈ సీజన్‌లో జరిగిన కొన్ని మ్యాచ్‌లతో పోల్చితే ఇదేమీ అంత పెద్ద హైస్కోరింగ్ మ్యాచ్ కానప్పటికీ ఐపీఎల్ చరిత్రలో మునుపెన్నడూ ఎరుగని రికార్డు నమోదయింది.

ఈ మ్యాచ్‌లో భారత్‌కు చెందిన ముగ్గురు 23 ఏళ్లలోపు ఆటగాళ్లు అర్థ సెంచరీలకు పైగా స్కోర్లు చేశారు. సన్‌రైజర్స్ తరపున నితీష్ రెడ్డి, రాజస్థాన్ రాయల్స్ తరపున యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్ 50 ప్లస్ స్కోర్లు చేశారు. ఈ విధంగా ఇంతకుముందెప్పుడూ ఒకే మ్యాచ్‌లో ముగ్గురు 23 ఏళ్ల లోపు ఆటగాళ్లు యాభైకి పైగా స్కోర్లు చేయలేదని ఐపీఎల్ గణాంకాలు చెబుతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 1075 మ్యాచ్‌లు జరగగా తొలిసారి ఈ రికార్డు నమోదయింది.

కాగా ఈ మ్యాచ్‌లో నితీశ్ రెడ్డి 42 బంతుల్లో 76 పరుగులు బాదాడు. అందులో ఏకంగా 8 సిక్సర్లు ఉన్నాయి. ఇక రాజస్థాన్ స్టార్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ 40 బంతుల్లో 67 పరుగులు కొట్టాడు. ఇక రియాన్ పరాగ్ 49 బంతుల్లో 77 పరుగులు బాదాడు.

# మూడు వేదికల్లో చాంపియన్స్ ట్రోఫీ!

### ఐసీసీకి పీసీబీ ముసాయిదా ప్రణాళిక



కరాచీ : 1996 తర్వాత ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఉవ్విళ్లూరుతున్న పాకిస్థాన్.. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడు వేదికల్లో నిర్వహిస్తామని ఐసీసీకి వెల్లడించింది. కరాచీ, లాహౌర్, రావల్పిండి వేదికగా అన్ని మ్యాచుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసి ఐసీసీకి అందజేసింది. ముసాయిదా ప్రణాళికలో భారత మ్యాచులను సైతం పాక్ గడ్డపైనే షెడ్యూల్ చేశారు. పీసీబీ ప్రతిపాదిత ముసాయిదా ప్రణాళికపై రానున్న వార్షిక సమావేశంలో ఐసీసీ చర్చించనుంది. పాక్‌లో పర్యటించేందుకు భారత్ నిరాకరిస్తున్న తరుణంలో.. ఆసియా కప్ తరహాలో హైబ్రిడ్ మోడల్‌లో చాంపియన్ ట్రోఫీని నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆసియా కప్‌లో భారత మ్యాచులకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వగా.. ఇతర మ్యాచులను పాకిస్థాన్‌లో నిర్వహించిన సంగతి తెలిసిందే.

# పోరాటం ముగిసింది

- క్వార్టర్స్‌లో ఓడిన అమ్మాయిలు, అబ్బాయిలు
- థామస్ కప్, ఉబెర్ కప్ ఫైనల్స్ 2024

చెంగ్డూ (చైనా): ప్రతిష్టాత్మక థామస్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా టైటిల్ డిఫెన్స్‌కు తెరపడింది. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో మెన్స్ జట్టు 1-3తో పరాజయం పాలైంది. అగ్ర జట్టు చైనా అలవోక విజయంతో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. యువ షట్లర్ లక్ష్యసేన్ మినహా మనోళ్లు అందరూ నిరాశపరిచారు. మెన్స్ సింగిల్స్ రెండో మ్యాచ్‌లో లక్ష్యసేన్ 13-21, 21-8, 21-14తో లి షి ఫెంగ్‌పై మూడు గేముల్లో గెలుపొందగా.. హెచ్.ఎస్ ప్రణరు 21-15, 11-21, 14-21తో మూడు గేముల పోరులో షి యుకి చేతిలో నిరాశపరిచాడు. మెన్స్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 15-21, 21-11, 12-21తో లియాంగ్, వాంగ్ చాంగ్ చేతిలో ఓటమి పాలయ్యారు. 51 నిమిషాల ఉత్కంఠ పోరులో సాత్విక్, చిరాగ్‌లు వెనుకంజ వేశారు. మెన్స్ డబుల్స్ రెండో మ్యాచ్‌లో కపిల, సాయిప్రతీక్ జోడీ 10-21, 10-21తో వరుస గేముల్లో చేతులెత్తేసింది. ఐదో మ్యాచ్ అవసరం లేకుండానే చైనా 3-1తో క్వార్టర్‌ఫైనల్లో గెలుపొందింది.

ఉబెర్ కప్‌లో అమ్మాయిలు సైతం నిరాశపరిచారు. క్వార్టర్‌ఫైనల్లో జపాన్ చేతిలో 0-3తో ఓటమి పాలయ్యారు. టైటిల్ లేకుండానే స్వదేశానికి పయనమయ్యారు. వరుసగా తొలి మూడు మ్యాచుల్లోనే చేతులెత్తేసిన మనోళ్లు 0-3తో ఓటమి చెందారు. ఉమెన్స్ సింగిల్స్ తొలి మ్యాచ్‌లో అష్మిత చాలిహ 10-21, 22-20, 15-21తో మూడు గేముల పాటు పోరాడింది. గంటకు పైగా సాగిన మ్యాచ్‌లో అయ ఒహొరి చేతిలో భంగపడింది. మహిళల డబుల్స్‌లో ప్రియ, శృతి మిశ్రా జంట 8-21, 9-21తో నమి, చిహరులకు వరుస గేముల్లో తలొంచగా.. మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో ఇషారాణి 15-21, 12-21తో నొజొమి ఒకుహరతో పోరాడి ఓడింది.

# బోపన్న జోడీ ఓటమి

మాడ్రిడ్ ఓపెన్ టెన్నిస్



మాడ్రిడ్ : టాప్ సీడ్ రోహన్ బోపన్న (భారత్), మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీకి మాడ్రిడ్ ఓపెన్‌లో షాక్ తగిలింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లోనే అగ్ర జోడీ పరాజయం పాలైంది. ఒక గంట 17 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో 6-7(4-7), 5-7తో వరుస సెట్లలోనే బోపన్న జోడీ నిరాశపరిచింది. స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ మెన్స్ సింగిల్స్‌లో టైటిల్ వేటకు దూరమయ్యాడు. చెక్ ఆటగాడు జిరి చేతిలో 5-7, 4-6తో వరుస సెట్లలో ఓటమి పాలైన నాదల్.. స్పానీశ్ టోర్నీలో చివరి మ్యాచ్ ఆడేసి అభిమానులకు భావోద్వేగ వీడ్కోలు పలికాడు.

# క్యాండిడేట్స్ కింగ్ మన గుకేష్

- ఫిడె క్యాండిడేట్స్ టోర్నీ విజేతగా అవతరణ
- ప్రపంచ కిరీటం వేటలో డింగ్ లిరెన్‌తో ఢ
- చాంపియన్‌గా నిలిచిన పిన్న వయస్కుడిగా రికార్డు

'ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాలనేది నా స్వప్నం'.. 12 ఏండ్ల ప్రాయంలోనే గ్రాండ్‌మాస్టర్ హోదా పొందిన డి. గుకేశ్ 2019లో నమ్మకంగా చెప్పిన మాట ఇది. గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడిగా నిలిచిన గుకేశ్.. ఐదేండ్లలో ప్రపంచ కిరీటం దిశగా అడుగులు వేశాడు. 2024 ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ చాంపియన్‌గా అవతరించిన డి. గుకేశ్.. ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న వరల్డ్ చాంపియన్‌షిప్ టైటిల్ వేటలో చైనా దిగ్గజం డింగ్ లిరెన్‌తో పోటీపడనున్నాడు.

టోరంటో (యుఎస్ఏ)

17 ఏండ్ల దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించాడు. 2024 ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ విజేతగా అవతరించాడు. ప్రపంచ మేటీ ఎనిమిది మంది గ్రాండ్‌మాస్టర్లు పోటీపడిన మెగా టోర్నీలో 14 రౌండ్ల పోటీల అనంతరం భారత చదరంగ రారాజు డి. గుకేశ్ చాంపియన్‌గా నిలిచాడు. 2014లో చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత క్యాండిడేట్స్ విజేతగా నిలిచిన తొలి భారత గ్రాండ్‌మాస్టర్‌గా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ఆద్యంతం ఉత్కంఠ రేపిన 14 రౌండ్ పోటీల్లో ఆరు గంటల హోరాహోరీ ఎత్తులకు తెరదించుతూ గుకేశ్ విజయబావుటా ఎగురవేశాడు.

వరల్డ్ నం.3 హికారు నకముర (యుఎస్ఏ)తో మ్యాచ్‌ను గుకేశ్ డ్రా చేసుకోగా.. ఇదే సమయంలో వరల్డ్ నం.2 ఫాబియానో (యుఎస్ఏ), వరల్డ్ నం.4 ఐయాన్ నెపోమ్నియాచి (రష్యా) మ్యాచ్ సైతం డ్రాగా ముగిసింది. దీంతో గుకేశ్ 9.0 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన విజేతగా అవతరించగా.. నెపోమ్నియాచి, ఫాబియానోలు 8.5 పాయింట్లతో తర్వాతి స్థానాలకు పరిమితం అయ్యారు. ఆఖరు రౌండ్లో అబసోవ్ (అజర్‌బైజాన్)పై విజయం సాధించిన ఆర్. ప్రజ్ఞానంద 7.0 పాయింట్లతో ఐదో స్థానంలో నిలువగా.. విదిత్ గుజరాతీ 6.0 పాయింట్లతో ఆరో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**